8/10/56

GOLKONDA PATRIKA
Hyderabad - Dn.

సంపుటి 9 ... సంచిక 239
పేజీలు 4 ... వెల 0-1-0
హైద్రాబాద్ ... సోమవారం
8—10—1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

Estd 1925 Reg H 4

గోలకొండ పత్రిక

100307

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

సంస్కృత కమీషన్‌పట్ల అధికశ్రద్ధ

న్యూఢిల్లీ, అక్టోబర్ 7. సంస్కృతం జీవభాషలనీ, సంస్కృత కమీషన్ కృషివల్ల ప్రభుత్వం చాల శ్రద్ధ చూపుతున్నదనీ భారత ప్రభుత్వ విద్యాశాఖ సలహాదారుడు శ్రీ కె. జి సయ్యిదీన్ కమీషన్ తొలి సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు. సంస్కృత భాషాభ్యాసాన్ని సులభతరంచేసి, ప్రస్తుతం దేశంలోగల రెండు విధాల సంస్కృతవిద్యలకుతగ్గ సుఖప్రదమైన సంబంధాన్ని ఎలా సాధించాలో కమీషన్ సూచించాలని ఆయనన్నారు.

నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలని కేంద్రం అభిలాష

20 వ తేదీన బలాబలాలు తెలుసుకొని ఉభయులలో ఒకరు ఉపసంహరించుకోవాలని సూచన

అధిష్ఠాన వర్గం మాత్రం ఎట్టి జోక్యమూ కల్గించు కొనదట

ముఖ్యమంత్రి శ్రీబూర్గుల వివరణ

హైద్రాబాద్, అక్టోబర్ 7

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసనసభా పార్టీ నాయకుని ఎన్నిక విషయంలో అధిష్ఠాన వర్గం ఎట్టి జోక్యాన్నీ కలిగించుకొనదని నేడు ఢిల్లీనుండి తిరిగి వచ్చిన రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు తెలియజేశారు. మామూలు ప్రజాస్వామ్య విధానంలోనే నాయకుని ఎన్నిక జరుగుతుందని ఆయనన్నారు. ఏకగ్రీవంగా ఎన్నిక జరగాలని అధిష్ఠానవర్గం అభిలషిస్తున్నదనీ, 20 వ తేదీన ఉభయ వర్గాల బలాబలాలు తెలియగలవు గాన అందొకరు పోటినుండి విరమించుకోవచ్చునని ఆయనన్నారు.

శ్రీరామకృష్ణారావు ఢిల్లీలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్, ప్రధాన కార్యదర్శులను కలుసుకొని నూతనరాష్ట్రనాయకుని ఎన్నిక విషయమై చర్చలు జరిపారు-

ఎన్నిక ఏకగ్రీవంగా జరిగితే అధిష్ఠానవర్గం సంతోషిస్తుందనడంలో సందేహం లేదని ఆయనన్నారు. పోటికి నిర్ణయించబడిన తేదీ అక్టోబర్ 21వ తేదీ [illegible] ఆలోచించి [illegible] ఉభయ బలంగల [illegible] ముఖ్యమంత్రి [illegible] శ్రీరామ [illegible] పోటీచేయవలసిన [illegible] ఉభయ వర్గాల [illegible] ఏకగ్రీవ [illegible] ఆలోచించి [illegible] ఏకగ్రీవం సంజీవ రెడ్డి [illegible] విషయం పార్టీ సభ్యులకు వివరిస్తారు.

తెలంగాణాలో ఒక అభ్యర్థికి అనుకూలంగా ప్రారంభించబడినట్లు చెప్పబడిన సంతకాల ఉద్యమము విషయాన్ని ప్రస్తావించి, ఒక అధిష్ఠానవర్గమేగాక ప్రతివ్యక్తీ ఖండించదగిన విషయమన్నారు. "ఇటీవల ఆంధ్రలో జరిగిన పొరబాటును తెలంగాణ సభ్యులెవరూ చేయకుండ అర్థిస్తున్నాను- ఇది పార్టీ ఎన్నిక- ఎవరెన్నైనా పార్టీసభ్యులంతా కలసి పని చేయాలి. ఆంధ్రలో సంతకాల ఉద్యమం ప్రారంభమయినప్పుడు అధిష్ఠానవర్గం వ్యతిరేకించినది. ఇట్టి పనులు వారికి ఇష్టం లేనట్లు ఢిల్లీలో నేను జరిపిన చర్చల వలన తెలిసింది" అని ఆయన అన్నారు-

పార్టీనాయకుని ఎన్నిక జరిగిన తరువాత సభ్యులందరూ కలసి రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలనీ, ఎన్నికలో సత్రకు విధానాన్ని అవలంబించాలనీ శ్రీ బూర్గులన్నారు.

(ఎ- ఎస్- ఎస్)

గవర్నర్ శ్రీ త్రివేది

హైద్రాబాదు, అక్టో 7

ఆంధ్ర గవర్నర్ శ్రీ చందూలాల్ త్రివేది రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ నుండి పద్మ విభూషణ బిరుదును స్వీకరించి ఢిల్లీనుండి నేడిక్కడికి వచ్చారు. రాత్రి రైలులో కర్నూలుకు బయలు దేరారు.

దీర్ఘజీవులు!

పెషావర్, అక్టో 7

పాకిస్థాన్‌లోని దక్షిణ వజీరిస్థాన్ యందలి పాక్రా గ్రామము ఖలీఫాముహమ్మద్ అన్నదే ప్రపంచంలోని అతి దీర్ఘ వయస్కుడుగా చెప్పబడుతున్నాడు- ఇతను 180వ పిట పురణించాడు- ఇతని తండ్రి ఇంతకన్నా ఎక్కువ కాలం జీవించాడని చెప్పబడుతున్నది- అతను రెండు వందల మీండ్లకుపైగా బ్రతికాడట-

ఈ ప్రాంతంలోని మరో గ్రామం వాసాలో ఆటవికుల వర్గపు నాయకుడు 150 మీండ్లు బ్రతికాడు- మరణించే వరకు కూడా ఆరోగ్యంగా ఉండి షికారు చేసేవాడట-

రెవెన్యూబోర్డు కార్యదర్శి శ్రీ కృష్ణమీనన్

భారత ప్రభుత్వ ఎగుమతులు దిగుమతుల కాయింట్ చీఫ్ కంట్రోలర్ పదవిని నిర్వహించుటకై ఢిల్లీకి వెళ్ళారు-

ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం

అక్టోబర్ 31 కే హైద్రాబాద్‌కు ప్రధాని ఆగమనం: ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, అక్టోబర్ 7

ఆంధ్రప్రదేశ్‌కు నవంబర్ 1 వ తేదీన ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోత్సవంచేస్తారు. 1953 అక్టోబర్ 1 న ప్రధాని నెహ్రూ కర్నూల్‌లో ఆంధ్రరాష్ట్రానికి ప్రారంభోత్సవంచేశారు. ఆంధ్ర, హైద్రాబాద్ మంత్రులు ఏకగ్రీవంగా కోరినందున నూతనరాష్ట్రానికి ప్రారంభోత్సవం చేయడానికి ఆయన అంగీకరించారు.

'ఆంధ్రప్రదేశ్'కు ప్రారంభోత్సవం చేయడానికి ప్రధాన మంత్రి శ్రీనెహ్రూ అంగీకరించారని నేడు ఢిల్లీనుండి తిరిగివచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి- రామకృష్ణారావు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రకటించారు- ఆంధ్ర, హైద్రాబాద్ మంత్రివర్గ ఆమోదాన్ననుసరించి తాము విషయాన్ని శ్రీ నెహ్రూకు ప్రస్తావించగా ఆయన అందుకు అంగీకరించారని శ్రీరావు అన్నారు- 'ఆంధ్ర ప్రదేశ్' ప్రారంభోత్సవం చేయడానికి శ్రీ నెహ్రూ అక్టోబరు 31 వ తేదీన వచ్చి ఇతరత్రా జరుగు కార్యక్రమాలలో గూడ పాల్గొని నవంబర్ 2వ తేదీనఢిల్లీ తిరిగివెళ్ళగలరని శ్రీరావు వ్యక్తపరచారు.

ఇంకా ఒకటి రెండు రోజులలో ఆంధ్రప్రదేశ్ ప్రారంభోత్సవకమిటీ ఒకటి నియమించబడి రాష్ట్ర ఉత్సవ నందర్భానుసారంగా చేయదగు కార్యక్రమాలనన్నీ యీ కమిటీ నిర్ణయిస్తుందని శ్రీ రావు ఉద్ఘాటించారు. యీకమిటీలో ఉద్యోగులు, ఉద్యోగేతరులు సభ్యులుగా ఉంటారు- నవంబర్ మొదటి తేదీ ఉదయం సైనికవందనం నమర్పించబడినాక 9-30నుండి 11 గంటల మధ్య ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కొత్త మంత్రులను ప్రమాణస్వీకారంచేయిస్తారు- తదనంతరం ఆంధ్ర ప్రదేశ్ శాసనసభికుల సమావేశంలో శ్రీ నెహ్రూ పాల్గొంటారు- సాయంత్రం ప్రభుత్వంవక్షాన శాసన సభికులకు విందుభోజనం జరుగుతుంది- అనంతరం శ్రీనెహ్రూ బహిరంగ సభలో పాల్గొంటారు- తుదకొక సాంస్కృతిక కార్యక్రమంతో నాటి కార్యక్రమం అంతమవుతుంది. నవంబర్ మొదటి తేదీన ప్రభుత్వ భవనాలతో సహా ఇతర భవనాలుకూడ విద్యుద్దీపాలతో నేడీప్యమానంగా ప్రకాశింపజేసి 'దీపావళి' దీపాలపండుగ విన్నరింపజేస్తాయేమోనని బూర్గుల జోస్యం చెప్పారు.

విద్యార్థుల నిరశన దీక్ష

సిద్దిపేట, అక్టోబర్ 7

జార్‌చేవిలోని అంతర్‌రాష్ట్ర సెలవు దినముల గృహనిర్మాణములో కలదాదాపు 108 మంది విద్యార్థులు నేడు నిరాహారదీక్షను బూనారు. అహమదాబాద్‌లో ప్రధాని నెహ్రూ బహిరంగసభలో ప్రసంగించినప్పుడు విద్యార్థులు అల్లరి చేసినందుకుగాను ఆ తప్పును బాధుగ్రహించుటకై ఈ నిరశనవ్రతంచేయబడుతున్నది. ఈ విద్యార్థులు బెంగాల్, ఒరిస్సా, ఆంధ్రా హైద్రాబాద్, మైసూర్, బొంబాయి, రాజస్థాన్, అజ్మీర్, ఢిల్లీ, పెప్సూ, ఉత్తర ప్రదేశ్, పంజాబ్‌లకుచెందినవారు.

తమ తోటి విద్యార్థులు అహ్మదాబాద్‌లో జరిపిన గోలకు క్షమాపణ చెప్పకొంటూ వీరు ప్రధాని నెహ్రూ దీర్ఘాయుష్మంతుడగాలని, ఆరోగ్యవంతంగా ఉండాలని కోరినారు.

నూతన ఆంధ్రప్రదేశ్‌కు గవర్నర్‌గా శ్రీత్రివేది?

నియమించబడే సూచన

హైద్రాబాద్, అక్టోబర్ 7

ఆంధ్రగవర్నర్ శ్రీ చందూలాల్ త్రివేది నూతన ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియమించబడుతారని నేడిక్కడ అతివిశ్వసనీయవర్గాలద్వారా తెలిసింది.

పరిపాలనానిపుణుడుగా గుర్తింపబడిన శ్రీత్రివేది మూడుసంవత్సరాల క్రితం ఆంధ్రరాష్ట్రం విర్పడిన నాటినుండీ దానికి గవర్నర్‌గా పనిచేస్తున్నారు. ప్రకాశం మంత్రివర్గం పడిపోయినప్పుడు తిరిగి గోపాలరెడ్డి మంత్రివర్గం అధికారాన్ని స్వీకరించేవరకూ ఆయన ప్రత్యక్షంగా ఆరాష్ట్రపాలనను స్వీకరించారు.

శ్రీ ఎస్.ఆర్. దాస్ ఆగమనం

భారత ప్రధానన్యాయమూర్తి

హైద్రాబాద్, అక్టో 7

భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. ఆర్. దాస్ మూడు రోజుల పర్యటనవిమిత్తం రైలులో నేడిక్కడికి హైద్రాబాద్ వచ్చారు.

హైద్రాబాద్ ప్రధానన్యాయమూర్తి శ్రీకమలాకర పాలిట్కర్, తదితర న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు, బార్ సభ్యులు స్టేషన్‌కు ఆయనకు స్వాగతమిచ్చారు- ప్రధాన న్యాయమూర్తి రేపు ప్యూ అతిథిగృహంలో ఈ మూడురోజులూ ఉంటారు.

నేడు సాయంత్రం హైద్రాబాదు బెంచినభ్యులు హైకోర్టుపద్ద విర్పాటు చేసినవిందులో భారత ప్రధాన న్యాయమూర్తి పాల్గొన్నారు- ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణారావు, హోంమంత్రి శ్రీవిందూ, హైద్రాబాదు ప్రధానన్యాయమూర్తి శ్రీకమలాకరరావు, న్యాయమూర్తులు, రిజిస్ట్రార్, బార్ సభ్యులు ఆయనకు స్వాగతమిచ్చారు.

విద్యామంత్రి ఎస్సోటే, అసెంబ్లీ స్పీకర్ వైద్య, పి.సి.సి. అధ్యక్షులు శ్రీ కె.వి. నర్సింగరావు ప్రభృతులు తేనిందులో పాల్గొన్నవారిలోగలరు.

భారత ప్రధాన న్యాయమూర్తి నవంబర్ 1 తో అంతరించనున్న హైద్రాబాదు హైకోర్టును సందర్శించి నూతనరాష్ట్రానికు న్యాయమూర్తుల నంపిణీసందర్భంలో వారిని కలుసుకొన్నారు. ఆయనరేపుమధ్యాహ్నం బార్ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తారు.

దేశ్‌పాండే విజ్ఞప్తి

రాష్ట్ర శాసనసభ ప్రతిపక్షనాయకుడు శ్రీ వి.డి. దేశ్‌పాండే నేడొక ప్రకటనలో మరాట్వాడా ప్రజల పాలకార్యార్థం బొంబాయి హైకోర్టు బెంచిని ఔరంగాబాదులో విర్పాటు చేయవలసిందిగా ప్రస్తుతం హైద్రాబాదులోనున్న భారత ప్రధాన న్యాయమూర్తికి విజ్ఞప్తి చేశారు. రేపు మరాట్వాడా అఖిలపక్షశాసన సభ్యులప్రతినిధివర్గం ఈనందర్భంలో భారత ప్రధానన్యాయమూర్తిని కలుస్తుందట.

అఖిల భారత స్పోర్ట్స్ కౌన్సిల్ గ్రాంట్లు

న్యూఢిల్లీ, అక్టో 7

అఖిల భారత స్పోర్ట్స్ కౌన్సిల్ ఈ సంవత్సరం ఏప్రిల్ నెలనుండి ఇప్పటి వరకు వివిధ అఖిల భారత స్పోర్ట్స్ సమితులకు విశ్వవిద్యాలయాలకు క్రీడారంగ కార్యక్రమాల అభివృద్ధికై రు. 155307ను మంజూరు చేసినది-

ఇండియా-తూర్పు జర్మనీ ఒప్పందం

మరో మూడేండ్లు ప్రస్తుత వ్యాపార ఒప్పందాన్ని పొడిగించాలని

న్యూఢిల్లీ, అక్టో 7

ప్రస్తుతం ఇండియా, తూర్పుజర్మనీల మధ్యగల వ్యాపార ఒప్పందాన్ని మరో మూడుసంవత్సరాలపాటుపొడిగించడానికి గాను ఉభయ ప్రభుత్వాలమధ్య ఒప్పందం కుదిరింది.

విదేశీ వ్యాపారశాఖ ఉపమంత్రి గెర్హర్డ్‌వీస్ నాయకత్వంలో తూర్పు జర్మనీ వ్యాపార ప్రతినిధివర్గంకొన్ని రోజులక్రితం యిక్కడికి వచ్చి వుంది.

చంద్ర మండలాన్ని ఘాటోతీసే రాకెట్

మాస్కో, అక్టోబర్ 7

చంద్రమండలానికి చాల చేరువగావెళ్ళి ఫొటోలుతీయగల ఒకరాకెట్‌ను 25 మీండ్ల వయస్సుగల సోవియట్ శాస్త్రవేత్త యర్గోరోవ్ తన పెట్టినట్లు ప్రకటించబడింది. ఆరాకెట్ తిరిగి భూమిపైకి వచ్చి తనరికార్డులన్నీ పరిశోధకులకు అందజేస్తుందట. యర్గోరోవ్ రాకెట్‌ను సోవియట్ శాస్త్రపరిషత్తు ఆమోదించింది.

శ్రీ కృష్ణమీనన్

కెయిరోనుండి లండన్‌కు రాక

లండన్, అక్టో 7

భారతమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు కైరోనుండి విమానంలో లండన్ చేరుకొన్నారు- కైరో లో ఆయన రెండు రోజులలో మూడు పార్టీ ప్రెసిడెంట్ నాసర్‌ను కలసి సూయజ్ సమస్యను చర్చించారు.

ఆయన లండన్‌లో ఎన్నిరోజులు వుండేదీ, ఎవరితో చర్చలు జరుపబోయేదీ, ఆతరువాత ఎక్కడికి వెళ్ళేదీ విలేఖరులకు చెప్పనిరాకరించారు.

సమస్యలకు కమ్యూనిజమే పరిష్కార మార్గం కాదు

భారి దౌర్జన్య విధానం వర్గ కలహానికి దారితీస్తుందని నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, అక్టో 7

భారతప్రధాని శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, భారత దేశ సమస్యలకు కమ్యూనిజం పరిష్కారమార్గమని భావించడం తెలివితక్కువని అన్నారు. కమ్యూనిస్టుల దౌర్జన్యవిధానం వర్గ కలహానికి దారితీస్తుందన్నారు-

తన్నెదిరించేవారిని ప్రచారం చేసుకొంటే స్వేచ్ఛ కమ్యూనిస్టుపార్టీకి గలదని ప్రధాని అన్నారు. అయితే, దౌర్జన్య చర్యలకు పూనుకొనరాదు. అన్ని సమస్యలూ శాంతియుతముగా పరిష్కారం కావాలి.

మత సంస్థలు కమ్యూనిస్టులకంటె జాతీకరణను శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీ లేక సోషలిస్టుపార్టీ ఆదర్శాల విషయములో కాంగ్రెసులో భిన్నాభిప్రాయం లేదని ఆయనన్నారు.

కాంగ్రెసులోనూ లోపాలున్నవనీ, వాటి నివారణ అవసరాన్ని చేసుకొని తొలగింప ప్రయత్నించాలని శ్రీ నెహ్రూ అన్నారు. కాంగ్రెసు కేవలము ఎన్నికలలో పోటీ చేయడమే గాక, యింకా ఎక్కువ పని చేయాలి.

భారత ప్రజలు ఆలోచించడము విరమించినందున ఇండియా వెనుకబడిఉన్నదని శ్రీ నెహ్రూ అన్నారు. విదేశాలు త్వరితగతిలో పురోగమించాయి. మనం విదేశాలలో పర్యటన మానం అనుకొంటాము- ఎడ్లబండ్లు మనకు రవాణా సాధనాలుగా ఉన్నవి- అందువలన కాంగ్రెసువాదులలో విప్లవాత్మకమైన మార్పు రావాలి- 10, 20 సంవత్సరాలలో అణుశక్తి ఎన్నో మార్పులను తేగలదని ఆయన అన్నారు.

డా॥ రాధాకృష్ణన్ స్వదేశ ప్రయాణం

మిగిలిన పర్యటన కార్యక్రమం రద్దు

టోక్యో, అక్టోబర్ 7

భారత ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ జపాన్ పర్యటనలోని మిగిలిన భాగాన్ని రద్దు చేసుకొని నేటిరాత్రి ఇండియాకు విమానంలో బయలు దేరారు. ఆయన భార్య అస్వస్థతపడినందున ఈ చర్య కైకొన్నట్లు ఇక్కడి భారత రాయబారి కార్యాలయం ప్రకటించినది.

సుప్రభాత పర్యటన నిమిత్తం జపాను వచ్చిన శ్రీ రాధాకృష్ణన్ ప్రభుత్వ అతిథిగా మంగళవారం వరకూ జపానులోనే ఉండవలసి ఉంది.

రాష్ట్ర అసెంబ్లీ వీడ్కోలు సమావేశం

హైద్రాబాదు, అక్టోబర్ 7

సంయుక్త హయిదరాబాదు శాసనసభ 'వీడ్కోలు సమావేశం' రేపు సాయంత్రం 2-30 గంటలకు ప్రారంభమవుతున్నది. రాష్ట్రాల పునర్విభజనానికి అవకాశమిచ్చేటట్లు పార్లమెంటు ఉభయ సభలూ ఆమోదించిన రాజ్యాంగ (ఏడవ సవరణ) బిల్లును సభ ఆమోదానికై కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ బి. దూబే ప్రతిపాదిస్తారు.

సమ్మెదారుల దుండగ చర్యలు

ఖైరతాబాద్‌లోని వాటర్ వర్క్సువద్ద పని చేసున్న వానిపై దౌరన్యం

హైద్రాబాద్, అక్టో 7

నిన్న సమ్మెను ప్రారంభించిన మజ్దూర్ సంఘ కార్మికులు ఎలక్ట్రిసిటీ, వాటర్ వర్క్సు మున్నగు ముఖ్యమైన సర్వీసులు పనిచేయకుండా చేయడానికిగాను దౌర్జన్య చర్యలకు పూనుకొన్నట్లు నేటిరాత్రి పబ్లిక్ వర్క్సు శాఖ జారీచేసిన పత్రికా ప్రకటన పేర్కొన్నది.

దుండగులు ఒక ప్రాంతంలో ఒక ఎ-3 లైనును ధ్వంసంచేసి, అనేక ప్రదేశాలలో స్లూస్‌వాల్వు కేబిలను తొలగించారు.

సమ్మెను ప్రారంభించిన మజ్దూర్ సంఘ కార్మికులు సమ్మెలో పాల్గొనక పనిచేస్తున్న కమ్యూనిస్టుల ఎ-హెచ్-జి-యు-సి కార్మికులతో కొన్నిచోట్ల కొట్లాటలకు దిగినారు. కార్మికవార్ దగ్గర కూడా యిట్టి కొట్లాటజరిగింది. ఫలితంగా ఎ.హెచ్-జి-యు-సి-కి చెందిన 32మంది అరెస్టు చేయబడినారు.

రాష్ట్ర మజ్దూర్ సంఘ అధ్యక్షుడు శ్రీ వి- ఎస్- మహాదేవ్‌సింగ్ నేడొక ప్రకటనలో ఎలక్ట్రిక్ పవర్ హౌస్‌వద్ద నిర్వహించబడిన 48 మంది కార్మికులలో యిద్దరు తప్పించుకోగల్గారని, ఎమర్జెన్సీ సెక్షన్‌లోని ముగ్గురు సమ్మెలో పాల్గొన్నారని తెలిపారు.

నిన్న నారాయణగూడ, బర్కత్‌పూర, కాచిగూడ, విశ్వవిద్యాలయ ప్రాంతంలో రాత్రి రెండున్నర గంటలపాటు విద్యుచ్ఛక్తి నిలిచిపోయిందని అయనన్నారు. నగరంలోని ఒక సినిమాహాలు మొదటి ఆటను రద్దుచేసుకొన్నది. విద్యుచ్ఛక్తిశాఖ, వాటర్‌వర్క్సు, పి-డబ్ల్యు-డి వర్క్సు పంపులలోని 90 శాతి కార్మికులు 16 వేల మంది సమ్మెలో పాల్గొన్నారని మహాదేవ్‌సింగ్ అంటున్నారు.

నేడు ఖైరతాబాద్‌లోని స్లూస్ వాల్వులో పనిచేస్తున్న మహ్మద్ జఫార్ అనే అతనిపై కొందరు దుండగులు దౌర్జన్యం జరిపారనీ, ఉభయ నగరాలకు నీటి సరఫరా నిలిచిపోయేటట్లు చేయాలని ఆ దుండగులు ఉద్దేశించారని తెలుస్తున్నది.

శీఘ్రమైన న్యాయాలకు లోనయిన శ్రీ జాఫర్‌ను ఆసుపత్రిలో చేర్చారు. ఇట్టి సంఘటనల ఫలితంగా అధికారులు ముఖ్య ప్రదేశాలలో సాయుధ పోలీసులను నిలిపారు.

మజ్దూర్ సంఘ సమ్మె ఫలితంగా పవర్ హౌస్, వాటర్‌వర్క్సు మున్నగునవి చేసే పనివారలతో పోలీసుల సహాయంతో నిర్వహించబడుతున్నవి.

కేంద్ర రెవెన్యూ బోర్డు సభ్యుడు

17 వ తేదీన శ్రీ వి.వి. చారి రాక

హైద్రాబాద్, అక్టో 7

కేంద్ర రెవెన్యూబోర్డు సభ్యుడు వి- వి- చారి అక్టోబర్ 17 వ తేదీన రెండు రోజులకొరకై హైద్రాబాద్ నగరానికి వస్తున్నారు-

వీరు హైద్రాబాద్‌కు వస్తున్న సందర్భంలో హైద్రాబాద్ ఛేంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఒక సాయంకాల సర్దాన్ని వీరివద్దకు పంపి అదాయపుపన్ను, వాణిజ్యవర్గాలకు ఇబ్బంది కరమైన తదితర విషయాల చర్చించుటకు నిర్ణయించుకొన్నది-

కృష్ణమీనన్‌చే క్షణ స్నాతకోపన్యాసం

నవంబర్ 4వ తేదీన

హయిదరాబాదు, అక్టో 7

పోర్టుబోలియోలేని భారత మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నవంబర్ 4 వ తేదీన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి స్నాతకోపన్యాసమిస్తారు.

అదేరోజున శ్రీ మీనన్‌కు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు, కైరోలోని భారత రాయబారి నవాబ్ అలీయావర్‌జంగ్, ఆంధ్రప్రదేశ్ శ్రీ మాడపాటి హనుమంతరావుగార్లకు గౌరవ డాక్టరేటు బిరుదులు ప్రదానము గావింపబడుతాయి.

శ్రీ దేశ్‌ముఖ్ రాక

యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ అక్టోబర్ 20 వ తేదీన హయిదరాబాదుకు వస్తున్నారు. ఆయన రాష్ట్రీయ్యీయ సంవత్సర క్రమానికంటె ఉస్మానియా విశ్వవిద్యాలయ విస్తరణ పథకం సరింతి యిక్కడి అధికారులతో చర్చలు జరుపుతారు. ఆయనక్కడి కాలుజారోజులుంటారు.

నమితికి నేడు పరీక్షా సమయం

ప్రెసిడెంట్ నాసర్ వివరణ

కైరో, అక్టో 7

ఈజిప్టు ప్రెసిడెంట్ కర్నల్ నాసర్ కైరో దినపత్రిక "అల్ మూసా" సంపాదకునికి యిచ్చిన ఇంటర్వ్యూలో సూయజ్ కాలువ సమస్య బిక్యరాజ్య నమితికి పరీక్ష అన్నారు. కాలువను అంతర్జాతీయం చేయడం దోపిడి, నమితి సామ్రాజ్యవాదానికి కొత్త పేరన్నారు.

ప్రస్తుత పాశ్చాత్య వార్తాసంస్థ యీ ఇంటర్వ్యూను నేడు న్యూఢిల్లీలో విడుదలచేస్తూ అరబ్ జాతీయత పెంపొందటం స్వజాతీయ ప్రపంచ యుద్ధానంతరం కాలు ముఖ్యమైన సంఘటనలనీ, ఈ భూమిపై విశక్తి దాని పురోగతిని అడ్డగించదలేదని పేర్కొన్నది.

బిక్యరాజ్య నమితి తన చరిత్రలో కొత్త ప్రయోగానికి గురిఅయినదనీ, అది ప్రపంచ ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నడుచుకోవడ గాని లేక నాశనాన్ని నమితివలె అంతరించడం గాని జరుగుతుందని నాసర్ అన్నారు. సూయజ్ కాలువ కంపెనీ ఈజిప్టు సంస్థనీ, అది ఈజిప్టు చట్టాలకు లోబడిఉండాలనీ ప్రపంచ ప్రజాభిప్రాయం.

బ్రిటిష్ ప్రెంచి ప్రభుత్వాలు దీన్ని వ్యతిరేకిస్తూ, సామ్రాజ్యవాదులు అరబ్ దేశాలమధ్య పొరుపులు తేవాలని ప్రయత్నిస్తున్నారని ఆయనన్నారు.

లక్క ఎగుమతి వ్యాపారం

డాక్టర్ యస్. ఆర్. సేన్

(గత 25 సంవత్సరాలలోని లక్క ఎగుమతి వ్యాపారాన్ని పరిశీలించి, కృత్రిమంగా తయారవుతున్న లక్కవల్ల, భారతదేశపు లక్కకు తీవ్రమైనపోటీ ఏర్పడిందనీ, అందువల్ల భారతదేశంలో నాణ్యమైన లక్కను వుత్పత్తిచేసి, తక్కువ, స్థిరమైన ధరలకు అందజేయాలని డాక్టర్ యస్. ఆర్. సేన్ యీవ్యాసంలో వివరిస్తున్నారు. సం॥)

భారతదేశపు ఎగుమతులలోలక్క ఒకముఖ్యమైనవస్తువు. ఈదేశంలో తయారవుతున్న లక్కలో ఎక్కువ మొత్తం విదేశాలకు ఎగుమతి అవుతున్నది. భారతదేశపులక్కలోనుమారు సూటికి 95 వంతులు అమెరికా, బిటను, జర్మనీ, హాంకాంగ్, ఇటలీ, ఫ్రాన్సు, జపాను, చైనా, స్వీడన్, బెల్జియం, అర్జెంటైనా, సోవియట్‌రష్యాలకు ఎగుమతి అవుతోంది. అందువల్ల భారతదేశపు లక్క విదేశనాణెలను ఆర్జించడానికి విశేషంగా తోడ్పడుతోందన్నమాట. లక్క అనేకరూపాలలో విదేశాలకు ఎగుమతి చేయబడుతున్నది. భారతదేశపు మొత్తంఎగుమతుల విలువలో లక్కఎగుమతుల విలువయొక్క శాతం 1938–39 లో 0.9, 1946-47 లో 3.75 ఉన్నది. ఎగుమతివస్తువుల జాబితాలో లక్క 1946–50 సంవత్సరాలలో 5,6 స్థానాలు 1935-59 లో 14, 15 వ స్థానాలనుపొందింది. మామూలు లక్క ఎగుమతులు జాబితాలో గాక 1110వ స్థానాన్ని ఆక్రమిస్తుంది.

లక్కఎగుమతి 1936-37 లో బాగాఎక్కువ. ఆ సంవత్సరంలో 8,33,964 హండ్రెడ్‌వైటుల లక్క ఎగుమతి అయింది. 1933-34 1939-40; 1941-42 సంవత్సరాలలో 7 లక్షల హండ్రెడు వైటులకు పైగా లక్కఎగుమతి చేయబడింది. 1951-52 వ సంవత్సరంలో 14, 84,03,599 రూపాయల విలువగల లక్క ఎగుమతిఅయింది. 1946-47; 1950-51, 1954-55 వ సంవత్సరాలలో 10 కోట్ల రూపాయల విలువగల లక్క ఎగుమతి అయింది.

అతితక్కువఎగుమతి 1943,44 లో 2,36,029 హండ్రెడువైటులు; 1942-43 లో 3,21,257 హండ్రెడువైటులు. 1931-33; 1934-35 1936-40 సంవత్సరాలలో ఎగుమతి విలువతక్కువ. ఆమూడు సంవత్సరాలలోను ఎగుమతివిలువ 2 కోట్ల రూపాయలకు తక్కువ.

గడిచిన 25 సంవత్సరాలలోను ఎగుమతి మొత్తాలలో తేడాకంటెఎగుమతి విలువల తేడా లెక్కువగా వున్నాయి. దాదాపుగా అన్నిసంవత్సరాలలోను ఎగుమతిమొత్తం 4 నుంచి 7 లక్షల హండ్రెడు వైటులలోవుగా వుంది. అయితేఎగుమతులవిలువ 2 కోట్ల రూపాయలు, 9 కోట్ల రూపాయలు మధ్యవున్నది. లక్కఎగుమతి యొక్కమొత్తం విలువలను నమీకించడానికి ఈ 25 సంవత్సరాల కాలాన్ని రెండుదశలుగా 1931 నుంచి 46 వరకూ, 1946 నుంచి 56 వరకూ విభజించి పరిశీలిస్తే సువ్యక్తమౌతుంది.

యుద్ధాత్పూర్వపు ఎగుమతులకు, యుద్ధానంతర ఎగుమతులకు తేడావుంది. ఇంతకుముందు లక్కను దిగుమతిచేసుకొని సోవియట్ రష్యా యిప్పుడు ఎక్కువమొత్తాలను రష్యా దిగుమతి చేసుకుంటున్నది. హాంకాంగ్, చైనా, ఇండోనీషియా, ఆస్ట్రేలియా దేశాలుకూడా యిప్పుడుభారత దేశపులక్కను ఎక్కువగాదిగుమతి చేసుకొంటున్నాయి. బెల్జియం, దనెర్లాండ్సుకు యుద్ధానంతర కాలంలో భారతదేశంనుంచి లక్కఎగుమతులు తగ్గాయి.

ఇటీవలి సంవత్సరాలలో భారతదేశపు లక్క థాయ్‌లేండు లక్కతోను, కృత్రిమంగా తయారయ్యే యితరరకాల లక్కతోను పోటీచేయవలసివస్తోంది.

థాయ్‌లెండులో లక్కఉత్పత్తిపెరిగింది. థాయ్‌లెండునుంచి లక్కయింతకుపూర్వం భారతదేశానికి పండఖడేది. ఇప్పుడుథాయ్‌లెండు అమెరికాకు సరాసరి ఎగుమతిచేస్తోంది. లక్కధరలకు స్థిరత్వంవుండడంలేదు. ఉత్పత్తిప్రమాణాలు సరిగాలేవు. కృత్రిమంగా తయారయ్యే లక్కమార్కెటులోకి బాగాపస్తోంది. పై అన్నికారణాలవల్ల భారతదేశపు లక్కవ్యాపారం దెబ్బతింటోంది.

పైపోటీని తట్టుకోడానికి భారతదేశం నాణ్యమైనలక్కను తయారుచేసి, తక్కువధరకు అందజేయాలి. లక్క ధరస్థిరంగావుండాలి. ధర తక్కువగా వుండాలంటే ఉత్పత్తిని పెంపొందించాలి.

లక్క ఎగుమతులను పెంపొందించడానికిగల మార్గాలను అన్వేషించడానికి ఎగుమతుల పెంపుదల సంఘం నెలకొల్పబడనున్నది. ఈ పథకాలన్నీఅమలులోకివస్తేలక్కఎగుమతి వ్యాపారంలోని ప్రస్తుత అవరోధాలు తొలగిపోయి, వ్యాపారం పెంపొందగలదు.

హాయిద్రాబాదురాష్ట్రానికి కేంద్ర చట్టం వర్తింపు

హైద్రాబాదు, అక్టో 7

రాష్ట్రంలోని ఖైదీల శిక్షలు ముద్రలను తీసుకోవడానికి అవకాశమిచ్చే 1309 ఫసలీ హయిద్రాబాదు శిక్షలు ముద్రల సాక్ష్యపు చట్టం అనక విషయాలలో లోపములతో కూడివున్నదని భావించబడడం చేత 1956 సంవత్సరపు హయిద్రాబాదు రాష్ట్ర ఖైదీల గుర్తింపు చట్టాన్ని జారీచేయడం ద్వారా పైన పేర్కొనబడిన హయిద్రాబాదు చట్టాన్ని రద్దుచేసి దాని స్థానే 1920 సంవత్సరపుఖైదీల గుర్తింపు చటం (కేంద్ర చట్టం నెం. 33-1920 సం) ఈరాష్ట్రానికి వర్తింపజేయబడింది. 1956 సం. పు హయిద్రాబాదు రాష్ట్ర ఖైదీల గుర్తింపు చట్టం రాష్ట్రముఖ్ అనుమతితో 4-9 1956 తేదీ నాటి అసాధారణ గజెటులో ప్రచురింపబడింది.

వన్యజీవజాలం పరిరక్షణ

మానవజాతికి కలిగే అశేషప్రయోజనాలు

వన్యజాతిమృగాలను, పక్షులను పరిరక్షించడంవల్ల గలిగే ప్రయోజనాలను వన్యజీవజాల పరిరక్షణకు సంబంధించిన ఈరెండవవ్యాసం వివరిస్తున్నది. మానవజాతి సంక్షేమానికి కూడా వన్యజాతిజాలం విశేషంగా తోడ్పడగలదు.

ప్రపంచంలోని ప్రతిప్రాణి ఒక ప్రత్యేక ప్రయోజనంకొరకు సృష్టించబడింది. అనేఆర్యోక్తి వివిధభాషలు మాట్లాడేవారి నోటివెంట మనంతరచుగా వింటూంటాము. అనానుడి అత్యధిక ప్రాముఖ్యంగల పరమసత్యం.

పక్షులుగాని, జంతువులుగాని, ప్రకృతి ప్రసాదించిన జీవకోటి పరిరక్షణలో ప్రత్యేకపాత్రను నిర్వహిస్తున్నాయి. అయితే అవినిర్వహిస్తున్న మహత్తరపాత్ర బహిరంగంగా కన్పించకపోయినా, ప్రాణికోటి పరిరక్షణకు తోడ్పడు తున్నది.

అరణ్యాలలోని ఒక ప్రాంతంలో లేళ్ళను వేటాడగా, వాటిసంఖ్య బాగా తగ్గిపోయిందనుకోండి. అట్టిచర్య ఆ ప్రాంతంలోని పశుసంపదకు తీరని నష్టం కలిగిస్తుంది. ఎందువల్లనంటే ఆప్రాంతంలోని పులులు, చిరుతపులులు తమఆహారం కోసం పశువులను, మేకలను కబళించడం ప్రారంభిస్తాయి.

పంటల సంరక్షణకు, మొక్కల పెంపుదలకు జంతువులు, పక్షులు విశేషంగా తోడ్పడతాయనే విషయం అందరికీతెలుసును. పంటలకు, మొక్కలకు చెరుపు కలిగించేమిడతలు, గొంగళిపురుగు, పీడ పురుగులుమొదలైనవాటిని వివిధరకాలపక్షులు, కీటకాలు ఆహారంక్రింద తినేస్తాయి. అంటే పంటలకు అవిప్రకృతి సిద్ధమైనరక్షకులు. అటువంటప్పుడు అట్టి పక్షులను, కీటకాలను విచక్షణారహితంగా నాశనంచేస్తే పంటలకే దెబ్బ ఏర్పడుతుంది.

ఈరకంగా పంటలను, మొక్కలను రక్షించేపక్షులు, కీటకాలుస్థానిక పరిస్థితులు, వాతావరణాన్నిబట్టి వేరుగావుంటున్నా, మొత్తంమీద సర్వప్రాణికోట్టినంక్షేమానికి అవితోడ్పడు తేనేవున్నాయి.

అడివిజంతువులను, పక్షులను నిర్మూలించడం మానవసంక్షేమానికి తోడ్పడంకానేకాదు. పైపెచ్చు వాటిని పరిరక్షించడంవల్ల మానవజాతికిఅనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయి.

పంజాబులో మిడుతలదండులను చంపడానికి రెండుప్రత్యేకరకాల పక్షులున్నాయి. వాటినిపక్షులులోగడ విచక్షణారహితంగా వేటాడబడేవి. ఇప్పుడు పంజాబులో ఆపక్షులకు శాసనరీత్యాదక్షణకల్పించబడింది. అవివ్యవసాయపు పంటలను రక్షించడానికి విశేషంగా తోడ్పడుతున్నాయి. ఆపక్షులు చిన్నవైనా, వాటియొక్క కత్తెరవంటి ముక్కులతో మిడుతలను చీల్చివేస్తాయి.

రిజర్వు అడవులలోను, జాతీయ ఉద్యానవనాలలోను, వన్యజాతిరక్షణ కేంద్రాలలోను వన్యజీవజాలాన్ని పరిరక్షించడం అత్యవసరం. జంతుప్రదర్శనకేంద్రాలలో వాటినిభద్రపరచడంవల్ల యుపకతరం వారికివాటియొక్క వుపయోగం కొంతవరకైనా తెలియడానికి తోడ్పడుతుంది.

మనజంతుకోటిలో ప్రముఖంగా పేర్కొనదగిన మృగరాజు, ఏనుగు, ఖడ్గమృగాల పరిరక్షణ యుగయుగాలుగా మనకుసంక్రమించిన పవిత్రధర్మం- పురాణాలలోను, గాథలలోను వాటి ప్రస్తావనను మనంతరచుగా చూస్తాము. సామాన్యప్రజలు అడవిజంతువులను చూస్తేనే ఆనందంతో ఒళ్ళుమరిచి పోతారు.

వన్యజీవజాలంయొక్క ఆచారాలు ప్రత్యేకలక్షణాలు, జీవిత విధానాలకు సంబంధించినవిజ్ఞానం మనసాంస్కృతిక సంపదకు అతిముఖ్యమైనవి- అవికూడా క్షీణించిపోకుండా తగిన కట్టుదిట్టాలుచేయాలి.

వన్యజాతి మృగాలలోను- పక్షులలోనుఅతిముఖ్యమైనవాటినిపరిరక్షించి వాటిసంఖ్యను పెంపొందించవలసిన బాధ్యత మనమీదవున్నది.

.....

ధర్మల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు కార్యాలయం మార్పు

హైద్రాబాద్, అక్టో 7

ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి ఆదిలాబాదు థర్మల్‌పవర్ స్కీముల థర్మల్ ఎలక్ట్రికల్ ఇంజనీరుకార్యాలయం 1956 అక్టోబరు 1వ తేదీ లగాయతు హయిద్రాబాదు నుంచి సెంట్రల్ రైల్వేపైవున్న రామగుండము కు మార్చబడింది.

ఆంధ్రప్రదేశ్ స్థాపన- సుముహూర్త విచారం

[మా కార్యాలయమునకు ముగ్గురు జ్యోతిష్కులుఆంధ్రప్రదేశ్ స్థాపనకుముహూర్తములను నిర్ణయించి పంపిరి. వాటిని యీ దినపత్రిక ప్రచురిస్తున్నాం.—సం॥]

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

హైద్రాబాద్‌నుండి శ్రీ మదాచార్య రఘునాథ చక్రవర్తిగారు యీ విధంగాముహూర్తమును తెలుపుతున్నారు:

"స్థితస్యగతిశ్చింతనీయా" అనగా ఉన్న నందర్భాన్ని బట్టి మనం సరిపుచ్చుకోవాలి. 1-11-1956 గురువారంనాడు ఆంధ్రప్రదేశ్ అవతరణ జరుగవలసినట్లు తేంద్రము అధికారికత్యా పర్కటించియున్నది. 1వ నవంబరు దుర్ముఖ ఆశ్వయుజబహుళ చతుర్దశి గురువారమై యున్నది. అనలు ముహూర్తము నిర్ణయించేటప్పుడు క్షీణచంద్రుడా పూర్ణ చంద్రుడా అని మీ మాంసచేస్తారు. బహుళ (10) దశమిదాటిన తర్వాత ముహూర్తమే రహితము చేయరుక్షీణచంద్రుడనే హేతువుచేతనే. మనకు ప్రకృతమున ఇచ్చిన అవకాశము నవంబరు 1 గురువారము. ఈ తిథి వార నక్షత్రములలోఇమిడి మనం తెలుకోవాలి. అప్పుడు కీడులోమేలు మనం ఎన్నుకోవాలి. దీని విషయమున జ్యోతిషికులు వారి వారి నిబ్బరము ప్రకారము వ్రాస్తున్నారు. ఉన్న మంచిచెడ్డలు బయటపెట్టితే ఆంధ్ర ప్రభుత్వము - హైద్రాబాదు వైభుత్వము సమష్టిగా ఒక నిర్ణయానికివచ్చి అనుకూల్యము ననుసరించి ఒక మార్గం అవలంబించటానికి అవకాశం ఉండగలదుల్లకై ముందుగానే పతచ్ఛుభ ముహూర్త చర్చకు పూనుకున్నాను.

హైద్రాబాద్ అబ్జర్వేటరీ ప్రకారము అక్టోబరు 31 నవంబరు 1 అనే రెండు తేదీలలోను సూర్యోదయము గం. 6-14 కావున దీనిని అనుసరించి ముహూర్త నిర్ణయం జరగాలె 31-10-1956 బుధవారంరాత్రి అనగా తెల్లవారుజామున గం. 4-[illegible] వరకు హస్తనక్షత్రము ఇది దృష్టిధృవమున్నము ప్రకారమే చెప్పబడినది. [illegible]ఉన ముహూర్తము చిత్తానక్షత్రము వచ్చిన తర్వాతనే చూడవలెను. బుధవారం రాత్రి అనగా తెల్లవారు జామున గం. 3-తీకు సింహ లగ్నం సమాప్త కన్యాలగ్నము ప్రారంభమవుతుంది. కన్య గం. 5-11 వరకు ఉంటుంది.

ఈ కన్యాలగ్నమున పుష్కరాంశకు సుముహూర్తము రహితం చేయవచ్చునా అంటే పుష్కరాంశ బుధవారంరాత్రి అనగా తెల్లవారుజామున గం. 4-4 లకు అప్పటికింకా హస్తానక్షత్రమే ఉంటుంది. కాబట్టి కన్యలోనే ఆఖరు నవాంశకు సుముహూర్తము రహితంచేస్తే అప్పటికి చిత్త వచ్చియుండటము అనే అభీష్టమునెరవేరుతుంది. ఆంధ్రదేశమునకు జన్మనక్షత్రము రేవతి. హస్త ప్రత్యక్షారావుతుంది. చిత్త సాధన కార అవుతుంది. కాబట్టి తీరాలము కొరకు ఈ చారితోక్కలిః తర్వాతకన్యలో ఆఖరి నవాంశకన్యయే- కన్యాలగ్నము ఆఖరి నవాంశ గం. 4-57నుంది 5-11 వరకు. అయితే కన్యాలగ్నము సకగల బలమేమిటి? లగ్నాధిపతి బుధుడు అస్తమించాడు. లగ్నములో శుక్రుడు నీచపడిపోయాడు, గురుడు నీచాంశను పొందియున్నాడు చంద్రుడు క్షీణించినాడు. ఇట్టిమోస్తరుగా శుభగ్రహములన్నీ కీడే చెరియొక అరిష్టము సంప్రాప్తమైంది. ఇక ఈ కన్యాలగ్నమును విడిచి మరొక లగ్నము చూద్దామంటే అవ్వకుకూడా శుభగ్రహబలము క్షతిజెందియే యున్నది. ఇక ఇందులో ఉండే మెరుగు ఏమిటంటే - బుధవారం రాత్రి అనగా తెల్లవారు జామున 4-46 గంటలకు చంద్రోదయము లగ్నములో నీచపడ్డప్పటికీ శుక్రుడు ఉచ్చాంశలోఉండటము- కుజుడుఅంశలో నీచపడినా పూర్ణశుభుడు కావున లగ్నములో ఉండటము, లగ్నాధిపతి అస్తమించినా ద్వితీయాధిపతితో పరివర్తన పొందియుండటము, ఇవికాకతృతీయ పద్ధములలో పాపగ్రహములుండటము. ఏకావకా 1956 అక్టోబరు 31వ తేదీ రాత్రి తక్కాల నవంబరు 1వ తేదీ గం. 4-57 ఎ-ఎమ్ నుంచి గం. 5 11 ఎ-ఎమ్‌వరకు సుముహూర్తము రహితమై కారాబల చంద్రబలములతో ఒప్పియున్నది. ఉదయం 5 గంటలవేళ ఇబ్బందికలిగించే వేళ కూడకాదు. ప్రభుత్వమువారు వివేచన చేయగలరు.

శ్రీ పర్వతనేని నారాయణరావు చౌదరి

ఏలూరునుండి శ్రీ పర్వతనేని నారాయణరావు చౌదరిగారిలా తెలుపుతున్నారు: ఆంధ్రప్రదేశ్ స్థాపన 1 11-56 వ తేదీ ఆశ్వయుజ బహుళ చతుర్దశి రోజున జరుగనున్నది. ఆరోజున చిత్తా నక్షత్రము 55 ఘడియలవరకు గలదు. బహుళక 1 వ తేదీన 11 గంటలకు యీ ప్రతిష్ఠాపన జరుపగలందులకు యేర్పాటు జరుగుచుండవచ్చును.

కాని ఆరోజున గం. 11-30 నిమిషములవరకు ధనుర్లగ్నము. జ్యోతిషశాస్త్రరీత్యా యీ లగ్నమునకు ప్రాముఖ్యతి అంతకాగుండలేదు. కన్యాలగ్న సమయమునకు మార్చినచాలా బాగుండును. కన్యాలగ్నమున తెల్లవారితే 1 వ తేదీ అనగా సూర్యోదయా త్పూర్వము గం. 3-45 నిమిషములకు బహు దివ్యమైన సుముహూర్తము.

14 వ శతాబ్దాదిని కోల్పోయిన ఆంధ్రులరాజ్యము, యిప్పుడు ఆంధ్రప్రదేశ్‌గా పునరుద్ధరణ జరుగుచున్నప్పుడు, మంచి ముహూర్తము చూచి యేర్పాటుచేయుట సముచితము. తెల్లవారు జామున కొంత యిబ్బంది కలిగినను దేశమునకు చాలా మేలు కలుగగలదు.

కన్యాలగ్న ద్వితీయాధిపతులకు తృతీయ షష్ఠాధిపతులకు పరివర్తన. లగ్నమునందు గురు చంద్ర, శుక్రులు, నవాంశ లగ్నమునందు ఉచ్చ శుక్రుడు. ఈ ముహూర్తమున ఆంధ్రప్రదేశ్ స్థాపన జరిగిన దేశ సౌభాగ్యమునకు, ప్రజలకు చాలా శుభము.

దైవజ్ఞ, శ్రీ పోతుకూచి వేంకటేశ్వర్లు

తెనాలినుండి శ్రీ పోతుకూచి వేంకటేశ్వర్లు గారిలా వ్రాస్తున్నారు:

1-11-1956 తేదిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణము 9-31-11-15 గంటలలోగా జరిపిన అనాటివార దుర్ముహూర్తము ముహూర్త లక్ష్యమునకు దోషమగుటలేదా? అను ప్రశ్న కలిగినది.

ఇది సుముహూర్తమగానే తెలియవలసియున్నది. ఎట్లనగా- దుర్ముహూర్తములు రవ్యాది వారములకు సంబంధించినవి. త్యాజ్య కాలములు అశ్వన్యాది నక్షత్రములకు సంబంధించినవి. ఈ రెండిటిని మహా దోషములుగానే నిర్ణయించి లగ్నకాలములకు సరిచూడవలయునని శాస్త్రోద్దేశము. గాని, తిథి, వార, నక్షత్ర, యోగ, కరణములలో నక్షత్రము ప్రధానమైనది. తిథి, వారములు ఆరోహణములుగాను, యోగకరణములు అవరోహణములుగాను తెలియచున్నవి. అవరోహణముల కంటె, ఆరోహణములు ప్రధానమైనవి- అనగా, నక్షత్రములు ఉత్తమమనియు, తిథి, వారములు మధ్యమములనియు, యోగ, కరణములు అధమమనియు ముహూర్త శాస్త్రమును పరిశీలించిన తెలియగలదు. అనగా తిథికంటెను వారము, వారముకంటెను నక్షత్రము, తిథి, వార, నక్షత్రములతో ముహూర్తము లేక లగ్నము, తిథి, వార, నక్షత్ర, లగ్నములతో గ్రహ సంపదను విచారించవలయునని సారాంశము.

అందులకే ముఖ్యకుముఖులైన తిథుల యందలి వదద, భద్రాది విభాగములు, వారములయందలి దుర్ముహూర్తకాలములు లగ్నములకు అడ్డువచ్చుటలేదు.

వార దుర్ముహూర్తము ఒక శనివారమునందు మాత్రమే పాటింపబడుచున్నది. అట్లనుటకు తిథి కంటెను, వారము ప్రధానమైనదిగావున.

లగ్నము, లేక ముహూర్తమునకు ప్రధానమైన నక్షత్ర సంబంధమైన "త్యాజ్య ఘడియలు" లగ్నవరోధకములుగా పాటింపబడుచున్నవి. దీనికే "విషనాడీ నమాయుక్తం శల్లగ్నం పరివర్జయేత్" అను ప్రమాణమున్నది. లగ్నమునకు వర్జ్యముండిన లగ్నము కూడదు. అట్లుగా శనివారేతర వార దుర్ముహూర్తముల విషయమున జరుగుటలేదు. ప్రసిద్ధముగా దుర్ముహూర్తమైన శనివారమునకే నని ఆచారమైయున్నది. ఇటులనే నక్షత్రదోషములు కొన్ని మహాదోషములుగా చెప్పబడియున్నను పాటింపబడుటలేదు- ఏలనన, మహాదోషములుగా తెలియుచున్న దోషములకు గ్రహసంపదయాపమన అపవాదములు గనపడుచున్నవి. ఎట్లనగా-

1 "చంద్రేలాభే దుర్ముహూర్తాంశదోషః"

2 "త్రిషష్ఠలాభగోభానుః"

3 "జీవనిలేకంటకస్థే, పాపే బాత్రిషడాయగే"

4 "లగ్నైకాదశగోరవిస్తు"

అను ప్రమాణములు దోషభంజకసామగ్రిగా తెలియుచున్నది.

కావున 1-11-1956 తేదీ ఉదయం 9-30 11.15 గంటలలోగా నూతన రాష్ట్రావతరణములకు ఉత్తమ సుముహూర్తముగా గ్రహించ వలయును.

హైద్రాబాదు పశుసంపద

ఎనిమిదవ పంచవర్ష సంఖ్యల సేకరణ

హైద్రాబాద్, అక్టో 7

భారత దేశంలోని ఇతర రాష్ట్రాలతో పాటుగా హైద్రాబాదురాష్ట్రములో కూడా 1956 ఏప్రిల్ నెలలో ఎనిమిదవ పంచవర్ష పశుగణనసంఖ్యల సేకరణ జరుపబడింది. ఈపనిఆర్థిక గణాంక వివరముల సేకరణ సంస్థ ఆధ్వర్యాన జరిగింది. పల్లెప్రాంతాలలో రెవిన్యూ, వ్యవసాయ, సహకార పశువైద్యశాఖల ఉద్యోగులు, పట్టణ ప్రాంతాలలో మునిసిపల్ కార్పొరేషనుల, టౌను కమిటీల ఉద్యోగులు ప్రాథమిక లెక్కలను సేకరించారు.

ఈ కార్యక్రమం వల్ల ఇప్పుడు తాత్కాలికంగా లభించిన సంఖ్యలను బట్టి రాష్ట్ర పశుగణము (ఎద్దులు, ఆవులు)లో దాదాపు 5 లక్షలపెరుగుదల జరిగినట్లు తేలినది. అంటే 1951 నుంది 1956 వరకు గల ఐదేండ్లకాలములో మూటికి 5 వంతుల చొప్పున పెరుగుదల సంభవించింది. 1951 లో పాలిచ్చే ఆవులు 7 లక్షలు వుండగా 1956 లెక్కల ప్రకారం 12 లక్షలు వున్నట్లు తెలుస్తున్నది. అంటే మూటికి 7 వంతుల చొప్పున పెరుగుదల సంభవించింది. అలాగే ఐదేండ్ల క్రితం పాలిచ్చే గేదెల సంఖ్య 4 లక్షలు వుండగా ఇప్పుడు 6 లక్షలు వున్నవి. అంటే మూటికి 5 వంతుల చొప్పున సంఖ్య పెరిగింది. అయితే రాష్ట్ర మొత్తం పశుగణ సంఖ్యలో మూటికి 1 వంతు చొప్పున తగ్గుదల కన్పించింది. ఇప్పుడు రాష్ట్రములోని పశుగణం సంఖ్య 187 లక్షలు. ఈ తగ్గుదలకు మేకలు, గొర్రెలు, గుర్రములు మొదలగువాటి సంఖ్య తగ్గిపోవడమే కారణం.

మొత్తం పశుగణంలో ఎద్దులు, ఆవుల సంఖ్య హెచ్చుగా వున్నది. ఇవి 97 లక్షలు కలవు. ఆ తరువాత గొర్రెల సంఖ్య 37 లక్షలు. గేదెలు దున్నపోతులు 25 లక్షలు కలవు. మేకలు 24 లక్షలుకలవు. గుర్రములు 0.65 లక్షలు, ఇతర పశువులు 3 లక్షలు కలవు.

ఐదేండ్ల క్రితం కోళ్ళ పక్షుల సంఖ్య 32 లక్షలు వుండగా ఇప్పుడు [illegible]రలక్షలైంది. అంటే మూటికి దాదాపు 50 వంతుల పెరుగుదలసంభవించింది.

1956 సంవత్సరపు లెక్కల సేకరణలో పూర్వంకంటే అనేక అభివృద్ధికరమైన మార్పులు ప్రవేశపెట్టబడినవి. ఇండ్లజాబితాలప్రతి ఖడకపై లెక్కల సేకరణ జరిగింది. భారతదేశమంతటా ఒకే విధమైన ఫారములు ఉపయోగింపబడినవి. సేకరింపబడిన లెక్కలలో తప్పులను సరిదిద్దడానికై ప్రవీణులైనఇనస్పెక్టర్లు అజమాయిషీ వహించారు. ఎన్యూమరేషను షెడ్యూళ్ళు ఇప్పుడుపరిశీలింపబడుతున్నవి. త్వరలోనే పశుగణం నికర సంఖ్యలు తెలగలవు.

హిందూమహాసభ అధ్యక్షత

న్యూఢిల్లీ, అక్టో 7

అఖిలభారత హిందూ మహాసభ ప్రధానకార్యదర్శి మరియు కోశాధికారి అగు వి. జి. దేశ్‌పాండేగ్వాలియరునాథ్ గారలు మహాసభ అధ్యక్షస్థానానికి పోటీ చేయకుండా ఉండటానికై నిర్ణయించుకొన్నారు. వీరు మహాసభ అధ్యక్షకరు ఎన్. సి. ఛటర్జీని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని కోరినారు-

---

సూయజ్‌పైఆంగ్లో-ఫ్రెంచు తీర్మానం

పరిష్కారాన్ని క్లిష్టంచేస్తున్నదని మాస్కో రేడియో విమర్శ

పారిస్, అక్టో 7

భద్రతామండలికి ఈనెల 5వ తేదీనఅందజేయబడిన ఆంగ్లో-ఫ్రెంచి తీర్మానము సూయజ్ వివాదపరిష్కారానికి ఒక ప్రాతిపదికగా తీసుకొనవలసుపడదని మాస్కో రేడియో పేర్కొన్నది.

భద్రతామండలియొక్క నిన్నటి సమావేశంపై ఈరేడియో ఆంగ్లో ఫ్రెంచి తీర్మానము ఈ సమస్య శాంతియుత పరిష్కారానికిగల అవకాశముల క్లిష్టంచేసినదని ఆరోపించి అంతరంగికవ్యవహారాలలో జోక్యం కలిగించుకొనవలెనని కోరుతున్నదని పేర్కొన్నది.

భద్రతామండలిసమావేశపు దర్శనలు బ్రిటన్ ఫ్రాన్సులు వాటిని బలపరుస్తున్న అమెరికా ఇంకా వలసతత్వాన్ని పదలక ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని ఈజిప్టు న్యాయమైన హక్కులకు భంగంకలిగించ దలుస్తున్నాయని స్పష్టంచేస్తున్నవి. బ్రిటన్ ఫ్రాన్సులు ఎత్తివేయుచున్నాకాలువ వినియోగదారుల హక్కులు వారికి ఇవ్వవలసిన గ్యారంటీని గూర్చియేకాని ఈజిప్టు సార్వభౌమాధికారానికి భద్రతను ఇచ్చేవిషయంకాదు. భద్రతామండలి ఈసమస్యను శాంతియుతంగా పరిష్కరించే అవకాశాలు లేకపోలేదు- రష్యాగూడా శక్తివంచనలేకుండా సూయజ్ వివాదం పరిష్కారానికి దోహదమివ్వగలదు.

సింగ సముద్రం కాలువ నిర్మాణం

15 వేల ఎకరాల సాగుబాటు

హైద్రాబాద్, అక్టో 1

కరీంనగర్ జిల్లా సిరిసిల్లతాలూకా ఎల్లారెడ్డిపేట గ్రామానికి ఈ నెల 3వ తేదీన కార్మిక మరియు పి.డబ్ల్యు.డి. శాఖల ఉపమంత్రి ఎమ్- ఎస్- రాజలింగంగారు వచ్చినప్పుడు బహిరంగసభ జరుపబడినది. సింగ సముద్రం కాలువ నిర్మాణానికి ప్రజలు కనబరుస్తున్న శ్రద్ధకు రాజలింగంగారు సంతృప్తి నెల్లడించారు- ప్రభుత్వం దీని వ్యవహారాన్ని పరిశీలించి రు. 62 వేల ఖర్చుకు అనుమతించినదని ఇందులో ప్రజలభాగం 16 వేలవరకు ఉండగలదని ఇప్పటి వరకు ఈ ప్రాంతంవారు ఈ కాలువకై ఇచ్చిన రు. 11 వేలుకాకతక్కినభాగం ఇచ్చిన ఎడల త్వరలోనే పని ప్రారంభింప బడగలదని వీరు తెలిపారు. ప్రజలకు చేయబడిన అపీల్ ఫలితంగా మూడువేల రూపాయలు సేకరింపబడి తహసిల్ ఆఫీసులో జమకట్టబడినవి. ఆమంత్రిగారు ఈ స్కీము విజయానికి తహసిల్దారు ఎక్కువ శ్రద్ధతీసుకొన్నందుకు అభినందించారు- ఈ కాలువక్రింద 15 వేల ఎకరాలు సాగుబాటులోనికి రాగలదు.

ప్రభుత్వానికి ఏ విషయమైనా ప్రజలు మెమొరాండములు సమర్పించుకొన్నా [illegible] ప్రాధాన్యము ప్రజలకు అం[illegible] 0-0 14 [illegible] టులో విచారిం[illegible] 6-0-0 13 0-0 [illegible] 50 0 68 0-0 [illegible] కాదని [illegible] గారు.

అఫ్ఘానిస్థాన్‌కు పంచవర్ష ప్రణాళిక

పెషావర్, అక్టోబర్ 7

తూర్పు అఫ్ఘానిస్థాన్‌లోని గార్దెజ్‌లో అఫ్ఘాన్ రాజు మహమ్మద్ జహీర్‌షా మాట్లాడుతూ అఫ్ఘానిస్థాన్‌కు విదేశ సహాయంతో పంచవర్ష ప్రణాళిక సిద్ధంచేయబడినదని అది దేశపు ప్రధాన సమస్యల పరిష్కరింపగలదని అన్నారు- అఫ్ఘానిస్థాన్‌కు ఆహార కొరత నివారణకుగూడ ఈ ప్రణాళిక తోడ్పడగలదు ప్రజలందరూ ప్రభుత్వంతో సహకరించాలని విజ్ఞప్తిగా ఉండాలని గూడా సలహా ఇచ్చారువీరు.

సిడ్నీలో గాంధీ జయంత్యుత్సవాలు

సిడ్నీ, అక్టోబరు 6

ఇండియా లీగు వారు అక్టోబర్ 2 వ తేదీన ఇక్కడ గాంధీ జయంత్యుత్సవాలు జరిపారు. ఆస్ట్రేలియాలో పర్యటన జరుపుతున్న ఇండియా ప్రభుత్వ ఆరోగ్యశాఖామంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు-

ఉత్సవ ప్రారంభంలో జాతీయ గీతం, ఆ తర్వాత "రఘుపతిరాఘవ రాజారాం" ఆలాపించబడ్డాయి.

ఈ ఉత్సవ సందర్భాన రాజకుమారి అమృతకౌరు ప్రసంగిస్తూ, భారత ప్రజలు ఏటా ఈ రోజున గాంధి మహాత్ముని ఆశయాలకు లక్ష్యాలకు తమ్ము తాము పునరంకితం చేసుకుంటారని అన్నారు- సత్యాహింసల యెడ గాంధీ మహాత్ముకిగల విశ్వాసాన్ని నిరూపించేకొన్ని ఉదాహరణలను ఆమె పేర్కొన్నారు-

నొవెహాల్ గ్రైప్ వాటర్ పిల్లల కొంపిలోగాలలో ఉపయోగపడును.

- మలబద్ధకం
- అపచనం
- పొటపోయడం
- విరోవనాబు
- పండ్లు పడుట
- యకృతముతిల్ పెరుగుట
- నిద్రలోభయపడుట
- నోరు పడుట
- సొట్టకారుట
- దాహం

నొవెహాల్ బేబీటానిక్ పిల్లలకొంపిలోగాలలో ఉపయోగపడును.

- బలహీనత్వం
- బాలక్షయ
- ఎముకమెత్తబడుట
- చిరుజ్వరమాయుట
- రోగానివారగా
- నంకరదౌర్బల్యం
- గజ్జి
- బొడ్డువాపుట
- నోరుపడుట
- పసితనం-పం

అహమ్మద్ ఎండ్ కంపెనీ హైదరాబాద్ Hyderabad

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోహెర్జ్)

మంగళవారం, అక్టోబరు 9

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), లలితగీతములు (ఎల్), 7-00 (తె-వా), 7-15 కార్యక్రమ వివరణ, తె. ఆర్. పిల్లంబ్రవర్తి, 7-45 (క-వా), 8 00 (ఆం-వా), 8-15 (హిం-వా), 8-30 కుమార్ పిస్సే: ఖయాల్ గోపికావసంత్ (జన్ శాల్), 8-45 ఎన్-ఎల్-శ్రీ-రావు: గీత్, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 తుమ్రీ, దాదా, 12-50 (మ-వా), 1-00 సారంగి (భ), 1-10 గేయ మాలిక (భ), 1-50 (తె-వా), 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 భక్తిగీతం బడును. 5-40 స్థానిక ప్రకటనలు, 5-45 హిందుస్థానీ సంగీత పాఠం, 6-00 మరాఠీలో కార్యక్రమం, 6-30 గ్రామ సీమ, వరకవి నివేదిక, గీతావళి: బి. యాదయ్యాచారి, వార్తలు, అభిప్రాయములు, బజారుధరలు, వాతావరణము, 7-00 (తె-వా), 7-15 గ్రామసీమ, అధికాహారోత్పత్తి ప్రసంగము, గీతావళి: బి. యాదయ్యాచారి 7-30 ప్రసంగము (హిందీ), 7-45 జన్ కా వత్ర్ మిలా శ్రోతల ఉత్తరాలకు జవాబులు (హిందీ, ఉర్దూ) 8-50 ప్రకటిండబడును, 8-00 కుమార్ పిస్సే: ఖయాల్ కేదార్ బిలంబిత్ (ఎక్ తాల్) ద్రుత్ (తీన్ తాల్), 8 30 తె. ఆర్. చెల్లం చక్రవర్తి, 9-00 (ఆ-వా), 9-15 (ఉ-వా), 9-30 తూఫాన్ కే బాద్ నాటిక (ఉర్దూ) ఘులామ్ జిలాని, 10-00 కుమార్ పిస్సే: ఖయాల్ జోగ్ విలంబిత్ (ఎక్ తాల్) ద్రుత్ (తీన్ తాల్), 10 30 ప్రసార సమాప్తి.

ఇప్పుడే వచ్చినవి.

అన్ని రకముల చేనేత చీరెలు, బ్లౌజ్ మెటీరియల్స్ దక్షిణభారతదేశములో ముఖ్య కేంద్రములనుండి వచ్చినవి. ఆకర్షణీయమైన అనేక రకములు.

బాత్ స్టోర్స్

శ్రీ వెంకటాచారి ముఖ్యమంత్రి క్రిగూడ, హైదరాబాద్ (ద) ప్రక్క పోలీసుకు

A. A.

గొప్ప తరగతి ఉలెన్ స్యూటింగ్స్
రయన్ ఫ్యాబ్రిక్స్. సిల్కు షర్టింగులు.
ఒక శతాబ్దమునుండి ప్రఖ్యాతిచెందిన కేంద్రము.

ఆర్. వెంటోజి

పత్తర్‌గట్టి, ఫోన్. 4769. హైదరాబాద్:
పండుగలకొరకు ప్రత్యేక సెలక్షన్.

A.A.

1956 దీపావళి సెలవులలో
కన్సెషనల్ రిటర్న్ టికెట్లు

1956 అక్టోబరు 30 వ తేదీ నుండి నవంబరు 4 వ తేదీ వరకు (రెండు రోజులు కలిపి) అన్ని రైల్వేలపైన 150 మైళ్ళకు లేక అంతకు ఎక్కువదూరముగల ఏ రెండు స్టేషనులమధ్య స్థానిక మరియు (కూపి బుకింగ్ ద్వారా ఒకటి రెండు, మూడవ తరగతులకు 1 3/4 (ఒకటిముప్పాతిక) ఒకే ప్రయాణపురేటులో కన్సెషనల్ రిటర్న్ టికెట్లు ఇవ్వబడును. 150 మైళ్ళ దూరముప్రకారము 150 మైళ్ళ కంటె తక్కువభాగపు రెండు స్టేషనులమధ్య కూడా కన్సెషనల్ రిటర్న్ టికెట్లు ఇవ్వబడును. అయితే 150 మైళ్ళకుగల కన్సెషనల్ రిటర్న్ రేటుప్రకారము రెండు సింగిల్ ప్రయాణపు రేటుకంటె తక్కువయుండును.

అడ్వాన్సుబుకింగ్ సందర్భములో ప్రయాణము ఆరంభించిన తేదీనుండిగాని లేక, రిటర్న్ టికెట్లు జారీచేయబడిన తేదీనుండి గాని తిరుగుప్రయాణము 15 రోజులలో పూర్తిగా ముగించవలెను. తిరుగు ప్రయాణములో ప్రయాణము ఆపుటకు వీలులేదు.

తిరుగుప్రయాణము మొదలుపెట్టకమునుపు ప్రయాణీకులు తమయొక్క సరియైన తేదీ నమోదు చేసుకొనుటకుగాను తమ రిటర్న్ సగము టికెట్టును బుకింగ్ ఆఫీసులో చూపించవలెను. ప్రయాణీకులు తమ రిటర్న్ టికెట్లపై తిరుగు ప్రయాణము తేదీ నమోదుచేయించుకోయినను లేదా తిరుగుప్రయాణములో ప్రయాణము ఆపుదలచేసినను అట్టివారు టికెట్టులేకుండా ప్రయాణముచేయువారుగా భావింపబడుదురు.

అటులలో నున్న నిబంధనలు, షరతులప్రకారము టికెట్లు ఇవ్వబడును. పూర్తి వివరములు సంబంధించిన స్టేషనుమాస్టర్ల నుండి పొందవచ్చును.

సెంట్రల్ మరియు వెస్టరన్ రైల్వేస్

భారతీయోత్పత్తుల ప్రదర్శనం

నైరోబీలో డిసెంబరు 22నుంచి పక్షం రోజులు

న్యూఢిల్లీ, అక్టోబరు 6

భారతదేశం ఎగుమతి చేస్తున్న సరుకులను ప్రచారంచేసే నిమిత్తం నైరోబీలో 1956 డిసెంబరు 22వ తేదీనుంచి ఒక పక్షం రోజులపాటు భారతీయోత్పత్తుల ప్రదర్శనం జరుగుతుంది. ఈ ప్రదర్శనంలో భారతదేశం ఉత్పత్తి చేస్తున్న సైకిళ్ళు, వస్త్రాలూ, క్రీడా వస్తువులు, ప్లాస్టిక్కులూ, తోలు వస్తువులు, నూనె విత్తులూ, పొగాకు, పొగాకు ఉత్పత్తులూ, వనస్పతి, తేయాకు, కాఫీ, ఊరగాయలూ, సుగంధ ద్రవ్యాలూ, జీడిపప్పు మొదలైనవి ప్రదర్శించబడతాయి.

తూర్పు ఆఫ్రికాకంతకూ నైరోబీ ప్రధానసరం కావడం చేతనూ, ముఖ్యఆఫ్రికా దేశాలకుకూడా అదే ప్రముఖ వ్యాపార కేంద్రం కావడం చేతనూ, ఈ ప్రదర్శనం అక్కడ ఏర్పాటు చేయబడుతోంది. ఈ ప్రదర్శనానికి తాము ఉత్పత్తి చేస్తున్న వస్తువులను పంపదలచుకున్న వ్యాపారులు కేంద్ర వాణిజ్య నిత్యాదాకం వస్తూత్పత్తి మంత్రిత్వశాఖకు చెందిన ప్రదర్శన విభాగంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలి.

హైదరాబాదు బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6

1956వ సంవత్సరపు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్సు సవరణబిల్లుకు; హైదరాబాద్ గనుల ప్రాంతాలలో మునిసిపాలిటీల స్థాపన బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది.

గోలకొండ గ్రంథాలయం

అపరిచిత లేఖ :

స్టీఫెన్ జ్విగ్ మూలానికి అబ్బూరి ఛాయాదేవి 10 ఏళ్ళ అనువరణ-సాధన ప్రకాశన్, హైద్రాబాద్ వారి ప్రచురణ- 134 పుటలు, వెల రూ॥ రూపాయి.

ఈ పుస్తకంలో భయం, హస్తలాఘవం, అపరిచిత లేఖ అనే మూడు పెద్ద కథలున్నాయి- మూడూ విశిష్టమైన తీరులో సంవిధాన పరుచబడిన సంఘటనలతో పఠితను అనుక్షణము చదివించగలవు.

అన్ని సంతోషాలు ఉన్నప్పటికీ తనకై తాను తెలియకుండానే మరొకరి జీవితములలోకి వ్రాలిపోవడం నేర్చుకున్న ఒక గౌరవనీయమైన యిల్లాలిలో త్రోక్కిసలాడే సామాజికమైన భయసంకోచాలే యీ రచనకు మూలాధారం- భర్త ఉదారుడు- ఆమె మనస్సు మళ్ళించ చేయడానికి, యీ రహస్యాన్ని బయటపెట్టకుండా ఉండేందుకు కెంటాడి, కెంటాడి లంచాలులాగే ఒక పైశాచిక స్త్రీ పాత్రను ఆమెపైకి ఉసికొల్పుతాడు. చివరకు భర్త ప్రేమపురస్సరంగా యిచ్చిన ఉంగరము కూడా పోగొట్టుకున్న పరిస్థితిలో ఆమె భర్తకు తనలో వేదన చెప్పుకుంటుంది. ఈ క్షణంలోనే ఎదురు చూస్తున్న భర్త ఆమెను క్షమిస్తాడు. నమూనా స్వరూపమైన పైశాచిక స్త్రీ, భర్త, తాను- యీ మూడు పాత్రల మధ్య సంఘర్షణ ఉత్తమంగా నిర్వహింపబడింది. హస్తలాఘవం అన్నది ఒక జేబుదొంగ యొక్క ఒకనాటి జీవితంమీద భాణంవంటిది. ఇందులో కథాగమనమంటూ లేదు గాని చక్కగా బహు వినయ తర్కశబలత ఉంది- అపరిచిత లేఖ యీ పుస్తకానికి మకుటాయ మానమైన కథ- అమాయకపు వయస్సులోంచి అమాయకంగా, నిర్మలంగా ఒక వ్యక్తిని ఆరాధిస్తూ వచ్చిన ఒక యువతి చనిపోతూ ఆ వ్యక్తికి వ్రాసిన లేఖ ఇది. ఆ వ్యక్తికిగల వందలాది ప్రియురాండ్రలో యెన్నడూ గుర్తుకురాని కన్ని రాత్రుళ్ళ అవసర ప్రియురాలుగా తనకు తానే సమర్పించుకొని ఆ యువతి అతని కొక కొడుకును కంటుంది- కాని కొడుకునుపుక్కుగా చూపి తన ప్రియుని దానికి అడ్డం రాదు. కొడుకు పోషణకు తను వ్యభిచారిణి అవుతుంది. అయినా మనస్సు అతనిదే. ఇలా ఒక వ్యక్తిని అపరిచితంగా ఆరాధిస్తు ఆ కొడుకుతో పాటు తానుకూడా మరణిస్తుంది. గాని తన గత చరిత్రను అతనికి తెలియనివ్వదు. చక్కని నిష్కాపట్యపు ప్రేమను యీ విషాద గాథ మనస్సుకు హత్తిస్తుంది.

ఇవన్నీ స్వతంత్ర రచనలనే స్ఫురింప జేస్తాయి.

వలయువారు సాధనా ప్రింటరీ, బాగ్ లింగంపల్లి, హైదరాబాదు-1. చిరునామాకు వ్రాయగలరు.

ఆహార్యం :

రచన: శ్రీ కుమార్- ఆంధ్ర థియేటర్స్ ఫెడరేషన్, రాజమండ్రి వారి ప్రచురణ 28 పేజీలు, వెల అరణాలు.

ఆంధ్ర థియేటర్స్ ఫెడరేషన్ తరపున విజయవాడలో యీసంవత్సరము జనవరి చివర మూడు రోజుల్లో నిర్వహింపబడిన నాటకకళా పాఠశాలలో బోధింపబడిన వివిధ నాటకీయాంశాలలో ఇది మేకప్‌కు సంబంధించిన పాఠ్యభాగం. ఇందులో మేకప్ పద్ధతులు, ఏ వచ్చస్సుకు ఏ పాత్రను ఎలా కలపాలి అన్న అంశాలు, ఏకైజింగ్‌కు అనుగుణంగా మేకప్ ఎలా ఉండాలి అన్న వివరణలూ సూక్ష్మములో మోక్షంగా పొందుపరచబడ్డాయి. ఈ పాఠశాలలో జరిగిన యితర పాఠ్యభాగాలనుకూడా వీరు త్వరలో ప్రచురిస్తారు- నాటకరంగానికి సంబంధించిన సమగ్ర శాస్త్రీయ పరిజ్ఞానం యీ విధంగా క్లుప్తంగానైనా కల్పించడం అవసరం. ఈ కృషి అభినందనీయం.

వలయువారు విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2. చిరునామాకు వ్రాయవచ్చును.

ప్రాథమికోపాధ్యాయ బోధనా మార్గదర్శి :

రచన: ఎన్- ఎన్- శాస్త్రి ఎం. ఏ, 34 పేజీలు, వెల అర్ధరూపాయి

రచయిత నల్లగొండలో ప్రభుత్వ బేసిక్ సెకండరీ టీచర్స్ ట్రేయినింగ్ స్కూలు సూపరింటెండెంటుగా పని చేస్తున్నారు. వారి అనుభవం మీద యీ మార్గదర్శి వ్రాశారు- ప్రాథమికప్రణాళిక విషయ బోధనా పద్ధతులు, క్రమశిక్షణాదికాలు, బడి కార్యాలయపు పనులు, టీచర్ల డ్యూటీలు ఇతర విషయాలు ఇవన్నీ యీ చిన్న పొత్తంలో పాఠ్యక్రమానుసారం వివరింప బడ్డాయి. శిక్షణ పొందని ఉపాధ్యాయులకు యెంతో ప్రయోజకారి.

వలయువారు రచయిత పేర వ్రాయ వచ్చును.

క్రోధం :

రచన: సెవరినా స్నాగ్లెక్ స్వామినాథోదయ పబ్లిషర్స్, గుడివాడ వారి ప్రచురణ, 56 పేజీలు, వెల రూ॥ రూపాయి.

ప్రప్రథమంగా యీ పుస్తకాన్ని గూర్చి చెప్పవలసింది ధర అధికము అని- తర్వాత పోలెండులోని ఆస్విబ్ కాన్ సెంట్రేషన్ క్యాంపులో నాజీ రాక్షసులు యెలా యుద్ధ ఖైదీలను హింసిస్తూ మారణహోమం చేశారో తెలుపుతూ వ్రాయబడిన యీ పుస్తకాన్ని కొండెపూడి శ్రీనివాసరావు గారు చక్కగా అనువాదం చేశారు. కాని ప్రపంచమంతా ఎన్ని సంకట సమస్యల మధ్య నతకుకమోతున్నా యుద్ధమన్నమాటను ఉచ్చరించడానికి నైతికంగా వెనుకాడుతున్న యీ రోజులలో రెండో ప్రపంచ సంగ్రామంనాటి రాక్షసనరఘటనలకు సంబంధించిన పుస్తకాలను కాపాలని అనువదించి ప్రచురించ వలసిన అవసరం ఎంతమాత్రం లేదు. ఈ పుస్తకాలకి పెట్టిన శీర్షిక నాజీలక్రోధమో లేక ప్రచురణ కర్తల క్రోధమో అర్థం కావడంలేదు.

ఉప్పు పరిశ్రమ

మానవులలో ఉప్పు పేర తెలియనివారు లేరు. కాని జీవితమునకు ఎంత ముఖ్యమో గమనించిన వారు మాత్రము అరుదుఅని చెప్పవచ్చును. శరీరములో ఉప్పు లేకపోతే మనిషి ఒక్కరోజు బ్రతుకలేడంటే ఆశ్చర్యపడవలసిన అవసరము లేదు. రసాయన పదార్థముల వ్యాపారములో ఇది ఒక ముఖ్య ముడి పదార్థముగా పనికివస్తుంది-

బహుశ మానవుడు గహాలలో నివసించిన కాలమునుండి అణుయుగ మువరకు ఉప్పు వహించిన ప్రముఖ పాత్ర మరికొకటి వహించియుండదు. దీనివిషయము వేదాలలో చెప్పబడి లేదు. కాబట్టి ఇది అతిపురాతన వస్తువనుటకు వీలు లేదంటారు కొందరు శాస్త్రజ్ఞులు. అయితే రాతియుగములో ఇది కొందరికి లభ్యము కాని మాట వాస్తవము కావచ్చు. ఇంగ్లీషువారు మన దేశములో నీలగిరి పర్వత ప్రాంతాలలో ఉన్న 'తోడా' జాతివారికి ఉప్పు రుచిని జూపించారు మధ్య ఆఫ్రికాలో దీనిని ధన వంతులుమాత్రము భోగ్య వస్తువుగా వాడుతారు. పాలు, మాంసమువాడే వాళ్ళకు వాటిలోనే ఉప్పు యుండటమువలన ప్రత్యేకమైన అవసరము లేదు. శాఖాహారులు, పప్పుదినుసులు తినేవాళ్లకు మాత్రము దీని అవసరముంటుంది. పుట్టినప్పటి నుండి ఉప్పుకు అలవాటుపడ్డవాళ్ళకు ఉప్పు లేకుండ తినలేరు. వైద్యుల సలహా ననుసరించి అప్పుడప్పుడు ఉప్పులేని తిండి తినవలసి వస్తుంది.

పూర్వము ఉప్పుపైన పన్ను ఎక్కువగా నుండుటవలన ఉప్పులో మన్ను కలిపేవాళ్ళు-పూర్వం ఉప్పు వ్యాపారము జాగుగా సాగుచుండేది. పడవలాంటి ఎడారులలో ఉప్పు వ్యాపారస్తులు వెళ్ళే ప్రత్యేకమార్గాలుకూడ ఏర్పడ్డటు 'లిబియా' ఎడారిలోను, భారతదేశములోను, మధ్య ప్రాంతాల్లోను, రష్యాలోను ఇటువంటి దారులుండేవి. గ్రీకులు, రోమనులు, 'శాస్త్రి- ఉప్పు' దేవతలకు నైవేద్యము పెట్టుండేవాళ్ళు. ఉప్పుతిన్నచోట ఎన్గ తలపెట్టకపోవడం విశ్వాసానికి నిదర్శనంగా కూడ చెప్పబడుతోంది. పూర్వ మొకప్పుడు ఉప్పే జీతానికిబదులు యిచ్చేవారట్టే కాస్త అబ్బురంగా ఉంటుంది. టిబెట్టులో డబ్బుకు బదులుగా దీనిని వాడేవాళ్ళు. ఇప్పుడు ఇంగ్లీషులో 'సాలరీ' అన్న పదానికి సాల్టు సంబంధముంది. రోమన్ సిపాయిలకి జీతంలో కొంత భాగము ఉప్పు యిస్తు జేవాళ్ళు. దానికి 'సాలరియం, అని పేరుండేది. దాన్నుంచే ప్రస్తుతము 'సాలరీ' అన్న పేరు వచ్చింది.

దక్షిణాదిని తాము బజారునుండి కొనుచోవు వస్తువుల జాబితాలో మొదటిపేరు ఉప్పు ఉంటుంది.

ఈ ఉప్పంతా మెల్లగా సముద్రాలలో చేరింది. కొంతభూమిపైనకూడ లభిస్తుంది. దానిని 'రాక్ సాల్టు' అంటారు. కాని అసలు ఉత్పత్తి స్థానము సముద్రమే. సముద్రాలన్నీ ఎండిపోతే 4.5 మిలియన్ టనులమైర వరకుఉప్పు పేరుకొనగలదని అంచనా వేయబడ్డది. సామాన్యముగా అంతటా ఉప్పునుమద్రపు నీటినుండే తీయబడుతున్నదికనుక ఉప్పుతోకొద్దిగాభేదముమాత్రము ఉండవచ్చును. ఒక్క గ్యాలన్ సముద్రపునీళ్ళలో 1/4బొండు ఉప్పు తేల్తుందని అంచనా వేయబడింది.

వ్యాపారమునకు పరిపడే ఉప్పు సూర్యరశ్మివల్ల సముద్రపు నీరుగాని ఉప్పు సరస్సుల నీరుగాని ఆవిరికావడమువల్ల లభిస్తున్నది. మనదేశములో ఉప్పు, సౌరాష్ట్ర, బొంబాయి, తిరువాన్కూరు, మద్రాసు, ఆంధ్ర, ఒరిస్సా సముద్రతీరాలలోలభిస్తుంది. 1952వ సంవత్సరములో మొత్తము ఉత్పత్తి చేసిన ఉప్పు 2826000 టన్నులు మనకువాల్సింది 2620000 టన్నులు మాత్రమే. మిగతాదిఇతర దేశములకు పంపబడ్డది- ఒకప్పుడీ ఉప్పు మన దేశ రాజకీయాలలో ప్రాముఖ్యము వహించింది- ఉప్పు సత్యాగ్రహాన్ని గురించి తెలియని వారరుదరు బొంబాయి నుంచి 30 మైళ్ల దూరములో ఉప్పు సిద్ధం చేసే స్థలాలున్నాయి- మిగతా కొన్ని సూరత్ నుండి మంగళూర్ ప్రాంతములో నున్నవి- సౌరాష్ట్రములో ముఖ్యముగా మిరాపూర్ ఖరాగోఢా మరియు భావనగర్ ప్రాంతములో నున్నవి- తిరువాన్కూర్‌లో నుమారు 14 ప్రదేశాలలో ఉన్నయి- రాజస్థానములో ఉప్పు సరస్సులున్నాయి- అలెగ్జాండర్ కాలమునుండి ప్రసిద్ధి కెక్కిన రాక్ సాల్టు ప్రదేశాలు పంజాబులో ఉన్నయి వాటిలో ఎక్కువ భాగము ప్రస్తుతము పాకిస్థాన్‌లో ఉన్నయి-

సముద్రపు నీటినుండి ఉప్పుతీసే పద్ధతివివిధప్రాంతాలలో వేరువేరుగా ఉంది సముద్రపు నీటిలో నీరే కాకుండ వేరేపదార్థాలుకూడ కలిసి ఉంటయి- సూర్యరశ్మికి నీరు ఎండిన తర్వాత, మిగత పదార్థాలన్ని గడ్డకట్టుకుంటయి- బొంబాయి ప్రాంతాలలో జనవరినుండి జూన్‌వరకు దక్షిణాదిన ఆగస్టునుండి నవంబరు వరకు ఉప్పుపరిశ్రమ సాగుచుండింది- అయితే అప్పటి శీతోష్ణ పరిస్థితిపైన ఆధారపడి ఉంటుంది-

బంగకుట్టిలో చేసిన కాలువల ద్వారా ఉప్పు నీటిని చిన్నచిన్న గుంటలలోకి ప్రవహింప జేస్తారు- ఇసుక, మన్ను, సుద్ద మొదలగునవి తీసివేయబడుతవి- ఆక్కడినుండి ఈ ఉప్పు నీరు ఉప్పు స్ఫటికములను తయారుచేయు పళ్ళెములలోకి పంపబడుతుంది- అక్కడ పూర్తి నీరు తీసివేయబడి శుభ్రమైన ఉప్పు తయారుమియబడుతోంది- ఉప్పుతీసినతర్వాత చేగిలినదానినుండి పొటాష్, బ్రోమైడ్, మిగ్నీషియం క్లోరైడ్ మొదలగునవి తయారుచేయబడుతవి-ఉప్పు యొక్క పరిశుభ్రతనుబట్టికూడ వివిధ తరగతులయందు విభజింప బడుతుంది-

భారత ప్రభుత్వము ఉప్పును గురించి తెలుసుకోవటానికిఒక ఉప్పు కమిటీనేసింది- దాని ఫలితంగా 1954లో భావనగర్ ఉప్పు పరిశోధనాలయాలు ఏర్పడినవి-కొన్నిచోట్ల ఉప్పు 'మోడల్ ఫార్మ్స్' కూడ ఏర్పాటు చేయబడ్డయి- ఈ పరిశోధనాలయం నుంచి ఉప్పు తయారుచేసే విధానమునురించి పరిశోధనలు సాగిస్తోంది- ఉప్పునుండి యితరపదార్థాలనుతయారుచేయు విధానమునురించి కూడ పరిశోధనలు జరుపబడుతున్నయి- హిమాచల్ ప్రదేశ్‌లో ఉప్పుగాలినుండి ఉప్పుతీసే విధానాలనురించి క్రొత్త పద్ధతులు ఆలోచింపబడుతున్నయి-

ఇక ఉప్పును గురించి ఉపయోగములు తెలియనివారుండరు, రుచి కోసము తినుబండారాలు చెడకుండ ఉంచటముకోసము పని కొస్తుంది- ఊరగాయలు చేయటానికి, మాంసము పొట్లాలలో కట్టటానికి చేపలు చెడకుండ ఉంచటానికి పనికొస్తుంది- లోళ్ళు శుభ్రపరచటానికి వస్తువులు పల్లగా ఉంచటానికి వాడబడుతున్నది- వ్యాపారరీత్యా ఇది చాల ముఖ్యమైన వస్తువు- కాస్టిక్ సోడా, బట్టల సోడా క్లోరీన్, బ్లీచింగ్ పౌడర్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ తయారు చేయటానికి ఇది చాల అవసరము- గాజు, సబ్బు, సిమెంటు చేయడానికి కూడ ఇది కావాలి- ఆధునిక పరిశ్రమలలో అన్ని పరిశ్రమలకు ఇది ముఖ్యమని చెప్పవచ్చును- ఉప్పులేకుండ పరిశ్రమ పని చేయదు- ఉప్పు లేనిదే వెత్తుడు పనిచేయదు- జీర్ణానికి కావలసిన హైడ్రోక్లోరిక్ యాసిడ్ దీనివల్లనే కల్గుతోంది- శరీరములోనుండి చెమట ద్వారా బయటికి వస్తుంది. శరీరములో ఉప్పులేకపోతే వివిధరోగాలు వస్తయి- ఉప్పు ఎక్కువైతె కూడ జబ్బులు వస్తయి- ముఖ్యముగా మూత్రకోశము పని చేయదు. గుండె జబ్బు, రక్తపోటు ఉప్పువాళ్ళకు ఉప్పు పనికిరాదు- ఉప్పులో కొద్దిగా అయోడిన్ ఉంటుంది- అది తక్కువగా యుండటము వలన జబ్బులు వస్తయి- మానవులకే గాక జంతువులకుకూడ ఉప్పు అవసరము- ఉప్పు అనాదినుండి, ఈ అణుపు యుగము వరకు ప్రాముఖ్యము వహిస్తూఉంది- 'భవాన్స్ జర్నల్ నుండి' శ్రీ రామారావు అనువాదం-

సమాజ సంఘసేవకులసభ

గుంటూరు, అక్టోబరు 6

ఈమధ్య రెడ్‌క్రాసు భవనంలో జిల్లాలోని వివిధ సేవాసంఘాలు సమావేశమై జిల్లా కలెక్టరు శ్రీ డి. ఆర్- సుందరం బి-ఎ-ఎస్-గారిని సమాజ సంఘసేవకసంస్థకు అధ్యక్షుడుగా ఎన్నుకొన్నాయి.

శ్రీయుతులు డా॥ సి- హనుమంతరావు (సెంటుజాన్సు అంబ్యులెన్సు సంఘం) డా॥ సి. వి. యు లా దేవి (గిల్టుఆఫ్ సర్వీస్) డా॥ సి. రామదాసు (రెడ్‌క్రాస్ సంఘం) డా॥ పి. వీరయ్యచౌదరి (భారత్ సేవక్ సమాజ్) డా॥ డి. జగన్నాథరెడ్డి (గుంటూరు మెడికల్ కాలేజి) జి. పుల్లారావు (భారతస్కౌట్సు అండ్ గైడ్స్) పి- ఏకా (రోటరీక్లబ్) వి. అనంతరామన్ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్), డా॥ ఆర్. ఆర్. రెడ్డి జిల్లామెడికల్ ఆఫీసరు (క్షయరోగసంఘం) శ్రీమతి సాధువమ్ము (సాధువమ్ము సేవాదళం) నత్తెనవల్లి) ఇ. రామకృష్ణారెడ్డి (ఎం. కళాశాల సంఘసేవాసమితి) గారలు ఆయాసంఘాలు చేస్తున్న సంఘసేవా కార్యక్రమాలకు సంబంధించినవివరాలు కలెక్టర్‌గారికి తెలియజేశారు.

అనంతరం కలెక్టర్‌గారు మాట్లాడుతూ జిల్లాకు సేవచేయటానికితాము కృషిచేయగలమని, తాము ఆంధ్ర రాష్ట్రగవర్నరు శ్రీ త్రివేదీగారికి కార్యదర్శిగా ఉన్నందువలన, సాంఘికసేవా నిర్వహణకు కావలసిన కాహాకు, అనుభవం కొంతసంపాదించామని, అందుకు తాము గవర్నరుగారికి కృతజ్ఞులమని అన్నారు.

శ్రీ డి. ఆర్. సుందరంగారు కలెక్టరుగా పదవీ నిర్వహణచేసిన అనంతరం సంఘసేవకుల సమాజం ప్రతినిధులను కలుసుకొనటం ఇదే ప్రథమం.

నూయజ్ వివాదం

సమితిపై ఇరాక్ రాజువిశ్వాసం

టెహరాన్, అక్టోబర్ 7

ప్రపంచపు అన్ని రాజ్యాలు తమ నౌకల రవాణాను సూయజ్ కాలువ ద్వారా జరుపుకొనే విధానాను ఈ కాలువపై ఈజిప్టుకు గల సార్వభౌమాధికారానికి భంగంకలుగకుండా ఉండేట్టును సంయుక్త రాజ్య సమితి సూయజ్ కాలువ విషయాన్ని పరిష్కరింప గలదని ఇరాన్ రాజు రజా షా పహ్లవి తమ విశ్వాసాన్ని తెలియచ్చారు-

ఇరాన్ సెనెటు ఛైర్మన్ నమాజ్ శాన్ని ప్రారంభిస్తూ ఈ ఇరాన్ కార్యదర్శిగా ఉన్నందువలన, సాంఘికసేవా నిర్వహణకు కావలసిన కాహాకు, అనుభవం కొంతసంపాదించామని, అందుకు తాము గవర్నరుగారికి కృతజ్ఞులమని అన్నారు.

శ్రీ డి. ఆర్. సుందరంగారు కలెక్టరుగా పదవీ నిర్వహణచేసిన అనంతరం సంఘసేవకుల సమాజం ప్రతినిధులను కలుసుకొనటం ఇదే ప్రథమం.

విదేశాంగ విధానం సమితి నిబంధనావళికి అనుగుణంగా ఉండగలదని ఈ ప్రాంతీయదళపైనసే బాగ్దాద్ ఒప్పందం దృఢం చేయబడగలదని అన్నారు- సోవియట్ దేశాన్ని గతమాసం తాను సర్వటించి వచ్చుట ఎక్కువ సంతృప్తిని కలిగించినదని అనుటవల్ల ఉభయ దేశాల స్నేహసంబంధాలు మరింత గట్టిపడినాయని అన్నారు వీరు-

చాత్తాద వైష్ణవ (సాత్తాని) సంఘం

హైదరాబాద్, అక్టోబరు7

వైష్ణవ సంఘ సంయుక్త కార్యదర్శి ఇలా తెలుపుచున్నారు:-

'చాత్తాదవైష్ణవ(సాత్తాని)సంఘం' అను శీర్షిక క్రింద తే 7-10-1956 నాటి "దక్కన్ క్రానికల్"లో ప్రచురింపబడిన వార్త సంఘ సభ్యులను మరియు వర్గీయులను తప్పుతోవలో పెట్టుటకు ప్రచురితమైనదే కాని వేరు కాదు- 4-10-1956 నాడు కార్యవర్గ సమావేశములో కేవలము సంఘ వ్యవహారమును గూర్చి చర్చింపబడి ఆమోదింపబడినవి- సంఘరాయన్నకలు తేది 23-9-56 నాడు పర్యవత్సర సమావేశములో జరిగినవి- అన్ని స్థానిక పత్రికలలో కూడ ప్రకటింపబడినది-

10 వ సంయుక్త వారము

అనుపమ వారి

'ముద్దుబిడ్డ'

(తెలుగు)

నటీ నటులు: లక్ష్మీరాజ్యం, జమున, సూర్యకాంతం,

రీవ వారం 2 వ వారం

రీగల్ రాజరాజేశ్వరి చంద్రకాంత

హైదరాబాద్. వరంగల్. రాయచూర్.

సోమవారము (7-10-56) నుండి గురువారము (11-10-56) వరకు సా॥ 2-30 గం॥ తగ్గింపు రేట్లతో ప్రత్యేక మ్యాటినీలు.

శోభనాచలవారి.

'కీలుగుర్రం'

(తెలుగు)

తారాగణం;- అంజలి, నాగేశ్వరావు.

అశోక్- హైదరాబాద్.

Trupix

4 వ సంయుక్త వారము

మోహన్ సేగల్ వారి

"న్యూఢిల్లీ"



తారాగణం: వైజయంతిమాల, కిషోర్ కుమార్, జబీన్, నాజిర్ హుస్సేన్.

లిబర్టీ హైదరాబాద్. (Trupix)

రాయల్ హైదరాబాద్.

శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

గురువారము (11-10-1956) న గొప్ప విడుదల.

ఆనందా వారి 'మేలుకొలుపు'

(తెలుగు)

తా: జమున, జి. వరలక్ష్మి, శ్రీరాం, సి. యస్. ఆర్, రమణారెడ్డి, కుటుంబరావు,

ఒకే పర్యాయము: సాగర్ ప్యారడైజ్ చౌదరి

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

Trupix ఫ్రియా విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి

నవకేతన్ వారి

ఫన్‌తూష్



-: తారాగణం :-

శీలారమణి, కె. ఎస్. సింగ్, కుమ్ కుమ్, భగవాన్ సిన్హా. జగ్గి, అబూబకర్.

అశోక్ అండ్ మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

Trupix జగత్ పిక్చర్ విడుదల.

అక్టోబరు 11 వ తేదీన విడుదల

ఇంపైన పాటలతో వినోదముగొల్పు హాస్యములతో తెరపైకి తేబడుచున్న అద్భుత చిత్రము.

ఏ. వి. యమ్. వారి

"చోరీ - చోరీ"

తారలు:- రాజ్‌కపూర్, రాజ్‌కపూర్, భగవాన్, గోప్, జానీవాకర్, ప్రాణ్, రాజ్‌మెహర, ఇందిరాబన్సాల్.

సంగీతము:- శంకర్ జైకిషన్. దర్శకత్వం:- అనంత్ ఠాకూర్.

ఒకే పర్యాయము

ప్రభాత్ & అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్:

నేటిరాత్రి నేటిరాత్రి

నేషనల్ ప్రొడక్షన్స్

"రక్త - కన్నీరు"

(తెలుగు)

తారలు:- శ్రీరంజని, (జూనియర్) ఎమ్. ఆర్. రాధ, దొరస్వామి,

చిత్రా సాగర్

సికింద్రాబాద్. హైద్రాబాద్.

రహత్ హనుమాన్

ముషీరాబాద్. రాయ్‌చూర్.

6 వ సంయుక్త వారము.

భగవాన్ బ్రదర్స్

'కర్-భరా'

తారాగణం: భగవాన్, శశికళ, నసీర్ ఖాన్, ప్రాణ్.

క్రిష్ణా విక్టర్ హౌస్

హైద్రాబాద్. సైఫాబాద్.

22 వ (సోలా) వారము

ఏ. వి. యమ్. వారి

"భాయీ- భాయీ"

ప్రభాత్ హైద్రాబాదు.

Trupix కర్ణాటక ఫిలిమ్స్ రిలీజ్.

14 వ సయు వారము.

గురుదత్ వారి 'సి- ఐ- డి'

తా: దేవానంద్, షకీల, కె. ఎన్. సింగ్. జానీవాకర్.

ప్యాలెస్ అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-30, 9-30 గం॥

(Trupix) విజయ రిలీజ్.

నల్లగొండ తాలూకా ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు

నల్లగొండ, 30-9-55

ది. 29-9-1955 సాయంత్రము స్థానిక బాలికోన్నత పాఠశాల ఆవరణలో నల్లగొండ తాలూకా ఉపాధ్యాయ సంఘ సర్వ సభ్య సమావేశము జరిగినది- అందులో స్థానికంగానూ, వివిధ గ్రామాలనుండి వచ్చిన 150 మంది ఉపాధ్యాయులూ, టెక్నిక్ ట్రైనింగు స్కూలు సూపరింటెండెంటు శ్రీ యస్- శాస్త్రిగారూ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి సత్యనాథంగారూ పాల్గొనారు- సమావేశాధ్యక్షులు శ్రీ కె- రామచంద్రారెడ్డి (తెలంగాణ జిల్లా ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి)గారు ప్రస్తుతం ఉపాధ్యాయులను ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించి, ఉపాధ్యాయులంతా యీ సంఘములో సభ్యులుగా చేరి దానిని పటిష్ఠం చేయవలసిందని కోరిరి- తాలూకా ఉపాధ్యాయ సంఘం గతములో నిర్వహించిన వివిధ కార్యక్రమములను గూర్చి కార్యదర్శి నివేదిక చదువబడిన తరువాతి యీ క్రిందివారు సూతన కార్యవర్గానికి ఎన్నుకొనబడిరి- 1- శ్రీ టి- నరసయ్య రావు (అధ్యక్షుడు), 2- శ్రీ పి- లక్ష్మారెడ్డి (కార్యదర్శి), 3- శ్రీ యస్- బి- రామకృష్ణ (సంయుక్త కార్యదర్శి), 4- శ్రీ మతి జయాబాస్ (కోశాధికారిణి), కార్యవర్గ సభ్యులను ఆయా కేంద్ర పాఠశాలలనుండి నియమించుకొనే అధికారం అధ్యక్షునికి ఇవ్వబడినది-

ఈ సమావేశములో యీ క్రింది విడుగురు రాష్ట్ర స్థాయీ సంఘానికి యీతాలూకా ప్రతినిధులుగా ఎన్నుకొనబడినారు-

1- శ్రీ టి- వి- జి- కె- శర్మ (హైస్కూలు) 2- శ్రీ టి- లక్ష్మారెడ్డి (హైస్కూలు) 3- శ్రీమతి సత్యనాథం (బాలికోన్నత పాఠశాల) 4- శ్రీ నాగం బుల్లారెడ్డి (టెక్నిక్ ట్రెయినింగ్ స్కూలు) 5- శ్రీ యస్- నర్సింగరావు (టె- ట్రె- స్కూ) 6- శ్రీ బి- లక్ష్మారెడ్డి (టె- ట్రె- స్కూ) 7- శ్రీ యం- కిష్టయ్య (మిడిల్ స్కూలు)-

ట్రయినింగ్ స్కూలు సూపరింటెండెంట్ శ్రీ శాస్త్రిగారు మాట్లాడుతూ "సమాజములో ప్రాథమికోపాధ్యాయుని స్థితి నేడతి దీనావస్థలో నున్నదనీ, ప్రభుత్వమూ ప్రజలూ యీ విషయంలో జాగ్రత్త వహించకపోతే ఉపాధ్యాయునిలో ఉదాసీనత పెరిగి మూలాన్నే ముప్పువాటిల్లగలదనీ, పూర్వకాలమువలెనే ఉపాధ్యాయునికి తగిన ప్రతిపత్తి ప్రజాస్వామిక వ్యవస్థలో యివ్వబడాలనీ, అప్పుడే ఆతడు రేపటి పౌరులూ, భావి నేతలూ కానున్న విద్యార్థులకు సరియైన విధంగా తీర్చి దిద్దగలడనీ" పేర్కొన్నారు-

తరువాత కార్యదర్శి వందన సమర్పణతో సమావేశము ముగిసింది-

ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం

గుండ్రాంపల్లి, అక్టో 7

తాలూకా రామన్నపేటలోగల గుండ్రాంపల్లిలోని ఉన్ని పారిశ్రామిక సహకార సంఘ ద్వితీయ మహాసభ మరియు యెన్నికలు 1-10-55న మధ్యాహ్నం గం॥ 2 లకు జరిగినవి. శ్రీ బండ బుల్లయ్యగారి అధ్యక్షతన మహాసభ ప్రారంభమైనది- శ్రీయుత లక్ష్మయ్య ఉన్ని పారిశ్రామిక సహకార సంఘము వరంగల్ కార్యదర్శిగారిచే మహాసభ సమావేశం ప్రారంభింపబడినది- శ్రీ యుత రామస్వామి అకౌంటెంట్‌గారు గత మూడు మాసముల రిపోర్టును చదివి వినిపించినారు- శ్రీయుతదర్గా పాండురంగ దుర్గయ్య ఉన్ని పారిశ్రామిక కేంద్ర సహకార సంఘం ఉపాధ్యక్షులుగారు యస్- నర్సప్ప హైద్రాబాద్ కేంద్ర సహకార సంఘం కార్యదర్శిగారు యం- లక్ష్మయ్య ఉన్ని పారిశ్రామిక సహకార సంఘము వరంగల్ కార్యదర్శిగారు సహకార సంఘములయిన స్పెక్టరు రామన్నపేట నయ్యాద్ సాదిక్ హుసేన్‌గారు, గన్‌సింగ్‌గారు, బడ్డ వీరయ్య పంచకమిటీ గుండ్రాంపల్లి గారు ప్రసంగించారు-యీక్రింద వివరించిన కార్యవర్గము ఎన్నుకొనబడినది-

శ్రీయుతులు: బండ బుల్లయ్య అధ్యక్షులు, కంకల బక్కయ్య ఉపాధ్యక్షులు, అనుముల అజారి కార్యదర్శి, జెట్ట రాములు కోశాధికారి, బండ కొండయ్య, బండ చిన బుల్లయ్య, పత్రి రామలింగయ్య, కడకంచి బీరప్ప, కడకంచి అరయ్య, కంకల యిట్టయ్య, బెడిదె బుల్లయ్య గారలు సభ్యులు-

గాంధీ జయంతి ఉత్సవము

నర్సంపేట, అక్టోబర్ 6

2 వ తేదీ ఉదయం నర్సంపేట (తాలూకా) సమీపంలో సోషల్ సర్వీసు వారిచే ప్రత్యేకంగా నిర్మించబడిన, వల్లభనగర్, వడ్డెరకాలనీ, ముదిరాజ, హరిజన కాలనీలు, అశోక్ నగరములలో వైభవోపేతముగ ప్రభాత ఫేరీలుతీసి ఉదయం గం॥ 8 లకు జండా వందనములు చేయబడ్డాయి. ఆయా ప్రదేశములలో జండావందనాది కార్యక్రమములలో లింగమూర్తి, మృత్యుంజయరావు, మధుసూదనరాజు, పెండెం కట్టయ్యగార్లు పాల్గొన్నారు. ఇందులో ప్రత్యేకంగా అశోక్ నగర్‌లో జయంతి ఉత్సవాలకు, సర్కారు రావు యం. రామారావు, గార్లు పాల్గొని ఉత్సవాలను నిర్వహించారు. సమావేశాలలో గాంధీజీ జీవితం వారు సంఘానికిచేసిన అమూల్య సేవ గురించి లింగమూర్తిగారు మాట్లాడారు. ఆ తర్వాత అధ్యాపకుల పక్షాన పిల్లలకు మిఠాయిలుపంచడం జరిగింది. చివర సమావేశం కమలాపురంలో జరిగి లింగమూర్తిగారి వందన సమర్పణతో ముగింపబడింది.

రాత్రి అన్ని కేంద్రములలోను దీపారాధనములు చేసి, భజనలు, కోలాటములు జరిపారు. ఈ ఉత్సవ కార్యక్రమములు రాత్రి 11 గంటల దాకా జరిగాయి.

హిందీప్రచారదినోత్సవము

హైద్రాబాద్, అక్టోబర్ 6

శ్రీ గాంధి జయంతి సందర్భమున ది 5-10-55 సాయంత్రం 6 గంటలకు హుయిద్రాబాద్ హిందీప్రచారసంఘ కార్యాలయమున, హిందీ ప్రచార సంఘ యాజమాన్యమున హిందీ ప్రచారదినోత్సవము జయప్రదముగా జరిగినది-

శివరాంపల్లి గ్రామ సేవా కేంద్ర సంచాలకులు శ్రీ రామకృష్ణ ధూత్‌గారు అధ్యక్షత వహించిరి- సర్వోదయ ప్రార్థనతో సమావేశము ప్రారంభమయ్యెను- శ్రీ రామకృష్ణ ధూత్ గారు తమ పురస్కారమున గాంధీజీ ప్రారంభించిన నిర్మాణ కార్యక్రమములన్నియూ స్వయం సంపూర్ణములనియూ, అవి ఒకదానితో ఒకటి కలసి సర్వ సంపదలకు నిలయమగునని సుదివిరి- సంపూర్ణ సర్వోదయ వ్యవస్థా నిర్మాణమునకు నిర్మాణ కార్యక్రమ శాఖలన్నియు కలసి సమష్టిగా కృషిచేయవలసియున్నదనియూ తెల్పిరి-

శ్రీ మండి జగన్నాథంగారు తమ పురస్కారమున గాంధీజీ ఆశయముల కన్నింటికీ శాంతిమూర్తి స్వరూపములో నున్నదనియూ, గాంధీజీ ఆశించినట్లుగా జాతీయ భాషలన్నింటి సాహచర్యములో హిందీని రూపొందించవలసియున్నదనియూ, తెలుగు మొదలగు భాషలన్నింటి సాహిత్య సంపదను హిందీలోనికి అనువదింపచేయవలయునని యూ తెలిపిరి-

హిందీ ప్రచార సంఘ కార్యదర్శి శ్రీ పేమూరి అంజనేయ శర్మగారు అతిథులకు అభివందనములు తెలియజేస్తూ ఢిల్లీలో సాహిత్య ఎకాడమీ ప్రభుత్వపక్షమున ప్రారంభించబడిన దనియూ, అకాడమీ పక్షమునకొన్ని తెలుగు గ్రంథములను హిందీలోనికి అనువదింపుటకు ప్రయత్నములు జరుగుచున్నవనియు ప్రభుత్వమువారే గాక ప్రజాహిత సంస్థలుగూడా యీ విషయమున కృషిచేయుట అవసరమనిరి-

కల్లుగీత పారిశ్రామికుల ఉరేగింపు

వరంగల్, అక్టోబర్ 6

ఈనెల నాల్గవ తేదీన కల్లుగీత పారిశ్రామిక సంఘం (ఐకమత్యం) వారు ఉరేగింపుగా వచ్చి కలక్టర్‌కు ఒక మెమొరాండం సమర్పించారు. ఆ మెమొరాండంలో స్థానికముస్తాబయల విధానము పారిశ్రామికులకు వ్యతిరేకంగా యున్నదని కావున కల్లుగీత పారిశ్రామికుల పట్ల శ్రద్ధ వహించి తగిన సహకార్యాల చేకూర్చమని కోరినారు. ఉరేగింపుకు శ్రీ బుచ్చయ్య కాశీనాథంగార్లు నాయకత్వం వహించారు. మునిసిపాలిటీ కల్లుదుకాణాలను మ్యునిసిపల్ ఆవరణలో ఉంచరాదని తీర్మానించినది కూడా.

భూదాన సేకరణ

కరీంనగర్, అక్టో 7

కరీంనగరము తాలూకాలో ఇందూర్తి, కాపురస్థులను శ్రీ అంబదాస రావుగారు రేయికరముల భూమిని జిల్లా భూదాన సమితికి దానమొసంగిరి.

నాస్తికోద్యమ కార్యకర్తల సమావేశం

హైద్రాబాద్, అక్టో 7

సూర్యాపేట నాస్తిక కేంద్రం నుండి శ్రీ కానాగారు ఇలా తెలుపుతున్నారు:-

"ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాలలో నాస్తికోద్యమాభివృద్ధిని గురించి పనిచేస్తున్న కార్యకర్తల సమావేశము నల్లగొండ జిల్లా, సూర్యాపేట నాస్తిక కేంద్రంలో అక్టోబరు, 20,21 (శని, ఆదివారములు) జరుగు సూర్యాపేట నాస్తికకేంద్రం నిశ్చయించింది.

కార్యకర్తలు తమ వివిధరకాల అనుభవాలను పురస్కరించుకొని, శాస్త్రీయదృక్పథంతో, అహింసా, ప్రజాస్వామిక సూత్రాలద్వారా గ్రామరాజ్యాశయాన్ని సాధించుటకు కనీస కార్యక్రమాన్ని రూపొందించి దాని అమలువరుచుటకు పై సమావేశములో ఒక నిర్ణయానికి రాగలదని ఆశిస్తూ కార్యకర్తలందరునూ సంఘసమావేశ చర్చలలో నిర్మాణయుతముగా పాల్గొనవలసి సూర్యాపేట నాస్తికకేంద్ర నిర్వాహకులు హృదయపూర్వకముగా ఆహ్వానిస్తున్నారు. కార్యకర్తలు తమ అభిప్రాయములను వ్రాతపూర్వకముగా సమావేశము ముందుంచుట అవసరము.

కార్యక్రమము: 20 అక్టోబరు ఉదయం గం. 11.30 లకు మాధ్యమిక పాఠశాలపాఠశాలవద్ద శ్రీ గోరాగారికి కార్యకర్తలస్వాగతము మధ్యాహ్నం గం. 3 లకు శ్రీగోరా సమావేశాన్ని ప్రారంభిస్తారు. కార్యకర్తలచర్చలు. తరువాత 21 అక్టోబరు ఉదయం 5-30 గం. లకు సూర్యాపేట కార్యకర్తలఊరేగింపు 8-30 గం. లకు కార్యకర్తలచర్చలు మళ్ళీ మధ్యాహ్నము 2-30 గం. లకు కార్యకర్తలచర్చలు. సాయంత్రము 6-30 లకు బహిరంగసభ.

జస్టిస్ విఠల్‌రావు దేశపాండే

ఏడుసంవత్సరాలు జడ్జిగా పనిచేసినతర్వాతరిటైర్ మోటూ

హైద్రాబాద్, అక్టో 6

హైద్రాబాద్ హైకోర్టుజడ్జి శ్రీ విఠల్‌రావు దేశపాండే. ఏడుసంవత్సరాలపాటు జడ్జిగావర్తించిన తరువాత నిన్న రిటైరయినారు.

నిన్న హైకోర్టులో మిగతాజడ్జీలు మరియు న్యాయవాదుల సమక్షంలో ప్రధానన్యాయమూర్తి శ్రీవిఠల్‌రావు చల్మీటీకర్ శ్రీ విఠలరావు చేసిన సేవను ప్రశంసించారు. ఇట్టివారిని కాపాడుకోల్పోవుచున్నందుకు విచారమున్నదని అన్నారు.

వీరితర్వాత అడ్వొకేట్ జనరల్ ఎన్-ఎస్- రాఘవన్ విశాఖపట్నం వైద్య తదితరులు మాట్లాడినారు.

సహకార అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలు

పనివాండ్రకు రోజుకు 10 అణాల నుండి రూపాయివరకు ఆదాయం

హైద్రాబాద్, అక్టో 7

సహకార అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలో పనిచేసే మనిషిలు రోజు ఒక్కంటికి పది అణాలనుండి ఒకరూపాయివరకు సంపాదించుకొంటున్నారని ఈమధ్య హైద్రాబాద్ ప్రభుత్వం ఏర్పరచిన అడ్‌హాక్ కమిటి జరిపిన సర్వేవల్ల స్పష్టమగుచున్నది- ఆనఫ్‌నగర్ అగ్గిపెట్టెల పారిశ్రామిక సహకారసొసైటీకి గోల్కొండ, జాతకపాలలో రెండు శాఖలు విస్తరింపబడినవి. ముషీరాబాద్ అగ్గిపెట్టెల ఫ్యాక్టరీకలుపుకొని ఇది 1300 తక్కువ ఆదాయం గల కుటుంబపు స్త్రీలకు పనిని చూపెడుతున్నది- వీరంతా మాజీసైనికులు మరియు మన్సబ్‌దార్ల కుటుంబాలకు చెందినవారు-

ఈ ఫ్యాక్టరీలలో పని చేస్తున్న మహిళలు ఇప్పటివరకు 39353 గ్రోసుల అగ్గిపెట్టెలతయారుచేశారు- వీరిలో 35400 గ్రోసులు అమ్ముడుపోయినవి- మిగతావి మార్కెట్‌లో విడుదల చేయబడుతున్నవి.

ఇప్పగూడెంలో గాంధీ జయంత్యుత్సవము

ఇప్పగూడెం, అక్టో 7

ఇప్పగూడెము తా॥ జనగాములో గాంధీజయంత్యుత్సవము మహా వైభవముగా జరుపబడెను. 2 వ తేదీ ఉదయము 5 గం॥ బాలబాలికలు, గ్రామయువకులు ప్రభాతఫేరి అనంతరము సరియగు 8 గం॥ పాఠశాల ఆవరణలో శ్రీ మొహమ్మద్ ముస్తాఫా హుస్సేన్ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులగారు పతాకారోహణ చేసిరి. తదుపరి గాంధీజీ పటము ఆవిష్కరణ జరిపి, ప్రార్థనలు, భజనలు శ్రీ యం. రంగారెడ్డిగారు చెప్పిన "రఘుపతి రాఘవ రాజారాం" అను కీర్తనతో ప్రారంభమయ్యెను. అనంతరము శ్రీ ఎం. బుల్లారెడ్డి స్థానిక కాంగ్రెసు అధ్యక్షులగారి అధ్యక్షతన సమావేశము జరిగెను శ్రీ పి- యల్- రావుగారు పంచాయతి కమిటి అధ్యక్షులు, శ్రీ రాఘవాచారి స్థానిక ఆసుపత్రి డాక్టర్, శ్రీ ప్రధానోపాధ్యాయులు జి. వి- స్వామి, వీరస్వామి, యం- యస్- రెడ్డి గాంధీజీ జీవితచరిత్ర వివరించిన తరువాత టి. వెంకటస్వామి గ. ఉ. అధికారులందరికి కృతజ్ఞతలర్పించిన పిమ్మట విద్యార్థులకు మిఠాయి పంచబడెను. సమావేశము దిగ్విజయముగా సమాప్తమయ్యెను.

పెండి, బంగారు ధరలు

సమ్రాట్ రాఘవులు గారి చంద్రయ్య దుకాణం.

సిద్ధంబర్ బజార్

టెలిఫోన్ నం. 4890.

హైద్రాబాదు, అక్టోబర్ 6

బంగారం	103-4-0
అరకేజీ	103-12-0
నవరత్న	68-0-0
పెండి 100 తులా	172-8-0
బిల్లర	1-12 0

లేఖావళి

నాగార్జునసాగర్ ప్రాజెక్టుముంపు గ్రామాలు

అయ్యా!

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ముంపు గ్రామాలప్రజల ఇబ్బందుల గురించి ప్రభుత్వాధికారులకు ఎన్నో సార్లు మనవి చేసుకున్నాము. ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (డాంసైట్) గారికి దరఖాస్తుపెట్టుకున్నాం ఇంతవరకేమీ చర్యలు తీసుకోబడలేదు.

డాంసైటుకుడి రాయవరంవరకు రోడ్డువేస్తున్నారు. యారోడ్డుకేయాక ముందు ఇరువరశెవ్వడూ రైతులకు నష్టరోడ్డుపైనియోగించబడభూమి నష్టడాబావుంటమని నోటీసు లేక పెచ్చరికగాని చేయలేదు. అందువల్ల రైతులు పైర్లుపేసి యుండిరి. యిప్పుడు అకస్మాత్తుగా రోడ్డుపని ప్రారంభించడంవల్ల పేసినపైర్లన్నీ పాడైపోవుచున్నవి. చాలావరకు యిప్పటికే నష్టపడిపోయినవి. నష్టపడిన రైతులకు ఎలాంటి ప్రత్యామ్నాయం యివ్వబడలేదు. డాంసైట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి లేక తాలూకా రెవెన్యూ అధికారులగాని నష్టపడినపైర్ల పంచనామా జరపలేదు. పెంటనే యీ పరిస్థితిని పరిశీలించి నష్టపరిహారం యిప్పించే ఏర్పాట్లు చేయవలసిఉన్నది.

నందికొండ గ్రామస్థులు అనేకకోట్లుండికచ్చి యిక్కడ క్యాంపుపేసిన కూలీలదగ్గర పశువులు పండులుపున్నవి. వారు తమఇండ్లు పునః రాత్రింబవళ్ళు స్వేచ్ఛగా పంటపొలాలలో విడిచిపెట్టుచున్నారు. యిందుమూలంగా రైతులకుకలిగే నష్టము కలిగేటట్లనక్కరలేదు. ఇట్టి పశువులను పంటపొలాలనుండి తోలివేయబోయిన రైతులను కూలీలు పట్టుకుని మెత్తగాకొట్టిన ఉదాహరణలున్నాయి. ఈపరిస్థితిని పదరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి దృష్టికి తేగా వారు యీపశువులను పట్టుకోవట్లేదన్నారు. కాని పండలకొలదిగావున్న పశువులను, పందులను లక్కరైతు గుట్టపైనున్న ఇంజనీరుగారి దగ్గరకు తోలుకుపోవడం, అందులో కూలీలు దాడిచేయడం తప్పకొని ఈపనిచేయడం అసాధ్యమైనదని. కాబట్టి యీపరిస్థితులలో మాగ్రామములో రైతులు పుండి తమవ్యవసాయిక కార్యకలాపాలు సరిపుచుకొనే అవకాశాలేమాత్రంలేవు. అందువల్ల ప్రభుత్వం వారు ఈపరిస్థితినగమనించి పెంటనే ముంపుగ్రామాల ప్రజలకు నష్టపరిహారం డబ్బులేక భూమిరూపములో యిప్పించినట్లయితే తమ కనుపుగా పుండేచోట్లకెళ్ళి వ్యవసాయంచేసుకోగలరు.

డాంసైటుపైనవున్న హాస్పిటాలులో డాక్టర్లుగారు బీదప్రజలకు మంచిగా వైద్యం చేయుచున్నారు. కాని వారుమాత్రం వింటేస్తారు? వారి దగ్గర నరిపోనురుండులు పరికరాలు లేవు. చింతలపాలెం గొల్లవాడి కాలువిరగగా అరడికి కట్టుకట్టేందుకు అప్పుడు పడ్రంగిపిలిచి చెక్కలు చెక్కించివెట్టి కట్టుకట్టినారు. యిలాంటివి ఎన్నో దుర్భరములున్నాయి. కాబట్టి హాస్పిటాలుకు సరిపోనురుండులు, పరికరాలు పంపించాలని ప్రభుత్వమువారిని కోరుచున్నాము. ఇట్లు

బోయ వెంకటరెడ్డి

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ముంపు గ్రామముల రైతాంగ మహాసభ

6-10-1955 అధ్యక్షుడు.

ఆంధ్ర శాసనసభ సమావేశం

కర్నూలు, అక్టోబర్ 7

ఆంధ్ర శాసన సభ అక్టోబర్ 15 నుండి 20 వరకు సమావేశం కాగలదు- 21 తేదీన విస్తృత ఆంధ్ర శాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకుని ఎన్నిక జరుగుతుంది-

వాడేయ్యవ్యాపారరేటు

గుబ్బాబుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నం. 4941

(గల్లాదు లేట్లు)

హైద్రాబాద్, 6-10-1955

120 శేర్ల పల్లా ఒక్కంటికి

జొన్నలు పియ్యం	50 0-0	52-0-0
సాంబర్లు	53 8 0	54 8-0
సాంబర్లు	58 0-0	61-0-0
సూకలు	38-0 0	43-0-0
వరంగల్ సాంబ	52-0-0	61-0-0
కందులు పెద్దవి	46 0-0	47-4 0
కందులుచిన్నవి	40-0 0	49 0-0
మినుములు	49-8-0	52-2-0
పెసలు	40-0-0	43 0-0
పెల్లం	39 8-0	50-0-0
పెల్లబొన్నలు	48-0-0	55-0-0
పచ్చబొన్నలు	44-12-0	48 1-0
మిరపకాయలు	170-0-0	215-0-0
కొడ్డుమిర్చి	150-0-0	175-0-0
ధనియాలు	53-0-0	80-0-0
పెసర్లు	45 0-0	46-8-0
ఉల్లిగడ్డ కొత్తది	11-0-0	14 8 0
ఉల్లిగడ్డ పాతది	15-0-0	13 0-0
చింతపండు కొత్తది	[illegible]	68 0-0
పెల్లనువ్వులు	[illegible]	[illegible]
ఇలాంటివలుకుచి	[illegible]	[illegible]
తోధనశక్కరి	[illegible]	[illegible]
అముదాలు	[illegible]	[illegible]
పెద్దకరంపవ్వు	[illegible]	[illegible]
చిన్నకరంపవ్వు	55	[illegible]
తనకవవ్వు	[illegible]	[illegible]
పినరవవ్వు	55	[illegible]
మినువవ్వు	[illegible]	[illegible]
లంకపిండి	[illegible]	[illegible]
ఖనియాలు	58-8-0	65-10-0
పులవలు	25-10-0	

12 శేర్ల పుడుము

అల్లం	5-0 0	5-8-0
యెల్లిగడ్డ	7 8-0	9 0 0
పల్లుగూడ	15-12 0	
ఆలుగడ్డ	4-0-0	

40 శేర్ల పుడుము

నెయ్యి	120-0-0	140 0-0

ఈ ప్రకారము తూకాలు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన పరుకులు పంపవచ్చును- తెప్పించుకోవచ్చును.

They all cried Thief Thief, but who was the Thief?



Written & Directed by SOMBHU MITRA-AMIT MAITRA

Music.. SALIL CHAUDHURY Lyrics.. SHAILENDRA

నేటిరాత్రి నేటిరాత్రి

ప్రఖ్యాత నటవర్గములో మొదటి పర్యాయముగా తెరపైకి తేబడిన చిత్రము.

రాజ్ కపూర్ వారి

"జాగ్‌తే రహో"

నటీనటులు:- రాజ్‌కపూర్, ప్రదీప్‌కుమార్, సుమిత్రాదేవి, పహారీసన్యాల్, నెమో, మోతీలాల్, స్మృతిబిశ్వాస్, సులోచన ఛటర్జీ.

రచన డైరెక్షన్:- సోంభూమిత్ర అండ్ అమిత్ మైత్రా.

సంగీతము:- సలిల్ చౌదరి.

దిల్‌షాద్ ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

అడ్వాన్స్ బుకింగ్: ఉ॥ 11-0 Koll సా॥ 1-0 Koll

(Cima.) నవయుగ రిలీజ్.

Edited, Printed Published by N. Narotham Reddy M. A. at the Golkonda Publications Ltd, Hyderabad